www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -171 బుధవారం 7 అక్టోబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

# ఎర్రవల్లి భూములపై సీఎం సమీక్ష

## కేసీఆర్ కుటుంబానికి నోటీసులు!





- సర్వేలో 45 ఎకరాల భూమి తేడా ఉన్నట్టు గుర్తింపు
- రికార్డులు సమర్పించాలని కేసీఆర్ కుటుంబానికి నోటీసులు
- అదే భూమిలో అమరవీరుల కాలనీ నిర్మాణానికి ఆదేశం
- జూన్ 2 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని సూచన

**హైదరాబాద్ అక్టోబర్ 6 (ప్రజావినికిడి):**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల భూముల సర్వే నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మిగతాది 2లో...

# ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు..

- రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు
- నెలకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేయాలని లక్ష్యం
- గత నెలలో రూ.1,345 కోట్ల పనులు జరిగాయని అధికారులు వెల్లడి
- ఔటర్ రింగ్ రోడ్డుపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం
- ప్రస్తుతం 41 వేల మంది కార్మికులతో కొనసాగుతున్న పనులు



**అమరావతి, అక్టోబర్ 6(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజధాని ప్రాంతంలో ప్రతి నెలా కనీసం రూ. 2 వేల మిగతాది 2లో...

# సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి

- ఈసీ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు ఇండియా కూటమి నేతల యత్నం
- రాహుల్ గాంధీ సహా పలువురు ఎంపీలను అడ్డుకున్న పోలీసులు
- భేటీకి తమను ఎవరూ సంప్రదించలేదని స్పష్టం చేసిన ఎన్నికల సంఘం




**న్యూ ఢిల్లీ అక్టోబర్ 6 (ప్రజావినికిడి):**
దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి నేతలు చేపట్టిన నిరసన ప్రదర్శనను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అయితే, తమతో సమావేశం కోసం ఏ రాజకీయ పార్టీ నుంచి కూడా ముందస్తు అభ్యర్థన రాలేదనిమిగతాది 2లో...



# మంచుగడ్డతో విశ్వ రహస్యాల ఛేదన

- భౌతిక శాస్త్రంలో ఫ్రాన్సిస్ హాల్జెన్‌కు నోబెల్..
- దక్షిణ ధ్రువంలో ఐస్‌క్యూబ్ అబ్జర్వేటరీ నిర్మాణంలో కీలక పాత్ర
- అతి శక్తిమంతమైన న్యూట్రినోలను గుర్తించినందుకు ఈ గౌరవం
- హాల్జెన్ దూరదృష్టి ఖగోళ శాస్త్రంలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని కమిటీ ప్రశంస

**న్యూ ఢిల్లీ అక్టోబర్ 6 (ప్రజావినికిడి):**
ఈ ఏడాదికి (2026) గాను భౌతిక శాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతిని అమెరికాలోని విస్కాన్సిన్-మాడిసన్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ హాల్జెన్ మిగతాది 2లో...

# పాక్ గూఢచర్య ముఠా గుట్టురట్టు

## నెట్‌వర్క్‌ను ఛేదించిన ఏపీ ఇంటెలిజెన్స్.. ఇద్దరి అరెస్ట్

- విశాఖ నేవీ స్థావరాల సమాచారమే లక్ష్యంగా కుట్ర
- 13 మంది నేవీ సిబ్బంది సహా 18 మందిపై నిఘా
- విశాఖ, కోయంబత్తూర్‌లలో ఇద్దరిని అరెస్ట్ చేసిన అధికారులు
- డబ్బు కోసం రహస్య సమాచారం చేరవేసినట్లు ఆరోపణలు


2లో.

# సుప్రీంకోర్టులో గెలుస్తాం

- స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా..
- : రామ్మోహన్ నాయుడు
- ఢిల్లీలో న్యాయ నిపుణులతో టీడీపీ నేతల చర్చలు
- జరిపిన బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని రామ్మోహన్ నాయుడు ప్రశ్న



**న్యూ ఢిల్లీ అక్టోబర్ 6(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు సుప్రీంకోర్టులోనూ పూర్తి అవకాశం ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ లక్ష్యంతోనే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టునుమిగతాది 2లో...

# ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడం తగదు!

ట్రూఅప్ చార్జీల పేరుతో రూ.5,420 కోట్లు మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం: హరీశ్




# ఫేక్ సర్టిఫికెట్ల బాగోతం

- తెలంగాణలో 35 మంది ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల తొలగింపు
- కాంట్రాక్టు నుంచి రెగ్యులరైజ్ అయ్యాక వెలుగులోకి బాగోతం
- మరో 320 మంది లెక్చరర్ల సర్టిఫికెట్లపై కొనసాగుతున్న విచారణ



# వాయుసేన చీఫ్‌గా అశుతోష్ దీక్షిత్

- ప్రస్తుతం వైస్ చీఫ్‌గా ఉన్న దీక్షిత్‌కు పదోన్నతి
- అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న అమర్ ప్రీత్ సింగ్
- 3,500 గంటలకు పైగా ఫైటర్ జెట్ నడిపిన అనుభవం
- త్రివిధ దళాల సమన్వయం, ఆధునికీకరణపై దృష్టి


2లో.

# రాష్ట్రంలో 105 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

- గ్రామాల్లో ప్రపంచస్థాయి విద్య
- విద్యుత్ ఉత్పత్తి తగ్గినా లోటు రానివ్వలే: భట్టి విక్రమార్క



**గరిడేపల్లి, అక్టోబర్ 6 (ప్రజావినికిడి):**
దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రపంచస్థాయి విద్య అందించాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన సూర్యాపేట జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల మిగతాది 2లో...

# ఫేక్ సర్టిఫికెట్ల బాగోతం

## తెలంగాణలో 35 మంది ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల తొలగింపు

**హైదరాబాద్ అక్టోబర్ 6 (ప్రజావినికిడి):**
తెలంగాణలో నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన 35 మంది ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లను ఇంటర్మీడియట్ విద్యాశాఖ విధుల నుంచి తొలగించింది. వారు సమర్పించిన సర్టిఫికెట్లు నకిలీవని ధ్రువీకరణ కావడంతో ఈ కఠిన చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

వివరాల్లోకి వెళితే, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదట కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేసిన వీరందరినీ 2023లో ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసింది. అయితే, వారి విద్యార్హత పత్రాలపై అనుమానాలు రావడంతో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆ సర్టిఫికెట్లను సంబంధిత విశ్వవిద్యాలయాలకు వెరిఫికేషన్ కోసం పంపింది. పరిశీలన అనంతరం ఆ సర్టిఫికెట్లు నకిలీవని యూనివర్సిటీలు తేల్చి చెప్పాయి. దీంతో విద్యాశాఖ సదరు లెక్చరర్లకు షో-కాజ్ నోటీసులు జారీ చేసి, వారి వివరణ తీసుకున్న తర్వాత సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఉద్యోగాలు కోల్పోయిన వారిలో రాజన్న-సిరిసిల్ల జిల్లా నుంచి ఆరుగురు ఉండగా, పెద్దపల్లి, సిద్దిపేట, సూర్యాపేట జిల్లాల నుంచి ముగ్గురు చొప్పున ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్, ఖమ్మం, నిర్మల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి ఇద్దరేసి లెక్చరర్లు ఉన్నారు. మరో ఎనిమిది జిల్లాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఈ జాబితాలో ఉన్నారు. ఇదే తరహా ఆరోపణలపై గతంలో సుమారు 10 మంది లెక్చరర్లను తొలగించినట్లు సమాచారం. ప్రస్తుతం మరో 320 మంది లెక్చరర్ల సర్టిఫికెట్లను కూడా వెరిఫికేషన్ కోసం యూనివర్సిటీలకు పంపినట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై సీబీ-సీఐడీ, విజిలెన్స్ విచారణ జరిపించాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఛైర్మన్ డాక్టర్ పి. మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో ఈ నకిలీ పత్రాలను పరిశీలించి, ధ్రువీకరించిన అధికారుల పాత్రపై కూడా విచారణ జరపాలని ఆయన కోరారు. మోసం రుజువైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# పాక్ గూఢచర్య ముఠా గుట్టురట్టు

**విశాఖపట్నంఅక్టోబర్ 6 (ప్రజావినికిడి):**
భారత నావికాదళానికి చెందిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్న పాకిస్థాన్ గూఢచర్య నెట్‌వర్క్‌ను ఆంధ్రప్రదేశ్ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం ఛేదించింది. "ఆపరేషన్ ఫైర్‌వాల్-2026" పేరుతో చేపట్టిన ఈ భారీ ఆపరేషన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా దాడులు నిర్వహించి ఇద్దరిని అరెస్ట్ చేశారు. ముఖ్యంగా విశాఖపట్నంలోని కీలక రక్షణ స్థావరాల సమాచారాన్ని శత్రు దేశానికి చేరవేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కేసులో మొత్తం 18 మంది అనుమానితులపై నిఘా పెట్టినట్లు కౌంటర్ ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి. వీరిలో 13 మంది నేవీ సిబ్బంది కూడా ఉండటం సంచలనం సృష్టిస్తోంది. 12 ప్రత్యేక బృందాలు ఏకకాలంలో కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక సహా 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సోదాలు జరిపాయి. నిందితులు పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ చానెళ్ల ద్వారా సంప్రదింపులు జరిపినట్లు ఆధారాలు సేకరించారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలను విశ్లేషిస్తున్నారు. అరెస్టయిన వారిలో విశాఖపట్నానికి చెందిన కాంట్రాక్టు డ్రైవర్ అన్నం సాయి వరప్రసాద్ ఒకరు. ఇతను నేవీ, ఇతర రక్షణ స్థావరాలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని డబ్బు కోసం పాక్ ఏజెంట్‌కు చేరవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అతనికి అక్టోబర్ 14 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించగా, ప్రస్తుతం విశాఖ జిల్లా జైలులో ఉన్నాడు.

రెండో నిందితుడు కోయంబత్తూర్‌కు చెందిన నేవీ ఉద్యోగి ప్రదీప్ ముఖర్జీ. పాకిస్థాన్ ఏజెంట్‌కు సంబంధించిన వాట్సాప్ ఖాతాను యాక్టివేట్ చేయడానికి అవసరమైన ఓటీపీని ఇతను షేర్ చేసినట్లు గుర్తించారు. ట్రాన్సిట్ వారెంట్‌పై అతన్ని విజయవాడకు తరలించారు. ఇతనికి కూడా అక్టోబర్ 14 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించగా, విజయవాడ జిల్లా జైలులో ఉంచారు. జాతీయ భద్రతకు సంబంధించిన అంశం కావడంతో ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించేందుకు అధికారులు నిరాకరిస్తున్నారు. మిగిలిన అనుమానితుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది.

# సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి

(మొదటి పేజి తరువాయి)



కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.
పార్లమెంట్ స్ట్రీట్ నుంచి ఈసీ కార్యాలయం వైపు 'ఇండియా' కూటమి నేతలు నిరసన ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ఎంపీలు పాల్గొన్నారు. వారిని ఆకాశవాణి భవన్, నీతి ఆయోగ్ సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ పోలీసు బారికేడ్లను దాటుకుని ఆల్ ఇండియా రేడియో ప్రాంగణంలోకి వెళ్లి, అక్కడే సుమారు కొన్ని గంటల పాటు గడిపారు. ఈ పరిణామాలపై ఎన్నికల సంఘం అధికారులు స్పందించారు. మంగళవారం తమతో భేటీ కోసం ఏ రాజకీయ పార్టీ కూడా ముందుగా అపాయింట్‌మెంట్ కోరలేదని వారు తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలోని బృందం వినతిపత్రం సమర్పించేందుకు వస్తున్నట్లు సాయంత్రం నాలుగు గంటల సమయంలో సమాచారం అందిందని, అయితే నిబంధనల ప్రకారం అధికారికంగా ఎలాంటి ముందస్తు అభ్యర్థన అందలేదని ఈసీ వర్గాలు వెల్లడించాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో అవకతవకలు జరిగాయని, ఎన్నికల సంఘంలో అంతర్గత విభేదాలు ఉన్నాయని ఆరోపిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఈ నిరసన చేపట్టాయి. ర్యాలీని అడ్డుకున్న పోలీసులు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్ సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్నారు.

# ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

(మొదటి పేజి తరువాయి)

ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో రెవెన్యూ రికార్డుల ప్రకారం 388 ఎకరాలు ఉండగా, క్షేత్రస్థాయి సర్వేలో కేవలం 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీంతో గల్లంతైన 45 ఎకరాల భూమి ఎక్కడుందో వెంటనే గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ భూమిని గుర్తించేందుకు ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాలకు సర్వే నోటిఫికేషన్లు జారీ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, సంబంధిత రెవెన్యూ రికార్డులను సమర్పించాలంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి నోటీసులు ఇవ్వాలని స్పష్టం చేశారు. సర్వే నంబర్ 325లోని భూమిని అమరవీరుల కుటుంబాల కోసం కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్కడ 'అమరవీరుల కాలనీ' నిర్మించి, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. ఈ నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగిస్తూ, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని ప్రభుత్వ, అసైన్డ్ భూములపై సమగ్ర విచారణ జరపాలని గతంలో అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ ఆదేశాల మేరకే రెవెన్యూ అధికారులు ఇటీవలి వారాల్లో ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# సుప్రీంకోర్టులో గెలుస్తాం

(మొదటి పేజి తరువాయి)

ఆశ్రయించిందని తెలిపారు. ఢిల్లీలో న్యాయనిపుణులతో అచ్చెన్నాయుడు, అనగాని సత్య ప్రసాద్, పార్థసారథి, రామ్మోహన్ నాయుడు చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని ప్రశ్నించారు. వారికి రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 34 శాతం కోటాను పునరుద్ధరిస్తే బీసీలకు సుమారు 16,800 పదవులు దక్కుతాయని... ఇది రాజకీయ అంశం కాదని, సామాజిక న్యాయానికి సంబంధించిన విషయమని స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్రాలు బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే మార్గాలను అన్వేషిస్తున్నాయని, ప్రభుత్వం కూడా సమస్యను జటిలం చేయకుండా పరిష్కారం కోసం చూస్తోందని వివరించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం చట్టాన్ని సవరించకుండానే రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించిందని నిలదీశారు. దీనివల్ల వేలాది మంది బీసీ నేతలు పదవులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 1987లో టీడీపీనే బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిందని, ఆ తర్వాత చంద్రబాబు హయాంలో దాన్ని 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు

# మంచుగడ్డతో విశ్వ రహస్యాల ఛేదన

(మొదటి పేజి తరువాయి)

గెలుచుకున్నారు. దక్షిణ ధ్రువంలో 'ఐస్‌క్యూబ్ న్యూట్రినో అబ్జర్వేటరీ' ఏర్పాటుకు ఆయన చేసిన విశేష కృషి, అత్యంత శక్తిమంతమైన ఖగోళ న్యూట్రినోలను కనుగొన్నందుకు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ఈ పురస్కారాన్ని ప్రకటించింది.

**ఏమిటీ న్యూట్రినోలు?**

న్యూట్రినోలు అనేవి విశ్వమంతా వ్యాపించి ఉండే అతి సూక్ష్మమైన కణాలు. ఇవి మనల్ని, మన భూమిని కూడా దాటుకొని నిరంతరం ప్రయాణిస్తూనే ఉంటాయి. కానీ, వీటిని గుర్తించడం చాలా కష్టం. ఎందుకంటే ఇవి దేనితోనూ సులభంగా చర్య జరపవు. అరుదుగా ఏదైనా అణు కేంద్రకంతో ఢీకొన్నప్పుడు మాత్రమే వీటి ఉనికిని పసిగట్టడం సాధ్యమవుతుంది. విశ్వంలో జరిగే అతి శక్తిమంతమైన ప్రక్రియల నుంచి ఈ న్యూట్రినోలు పుడతాయి. ఇతర కణాల్లా కాకుండా, న్యూట్రినోలు తమ దిశను మార్చుకోకుండా, శక్తిని కోల్పోకుండా నేరుగా మనల్ని చేరతాయి. అందువల్ల, విశ్వంలోని రహస్యాలను ఛేదించడానికి ఇవి కీలక సమాచారాన్ని అందిస్తాయి.

దక్షిణ ధ్రువంలోని స్వచ్ఛమైన మంచును ఉపయోగించి న్యూట్రినోలను పట్టుకోవచ్చనే అద్భుతమైన ఆలోచనను ఫ్రాన్సిస్ హాల్జెన్ తొలిసారిగా 1988లో ప్రతిపాదించారు. మంచులో న్యూట్రినో అణు కేంద్రకంతో ఢీకొన్నప్పుడు ఒక కాంతి వెలువడుతుందని, ఆ కాంతిని సెన్సార్ల ద్వారా గుర్తించవచ్చని ఆయన భావించారు. భూకంపాలు లేని స్థిరమైన భౌగోళిక ప్రాంతం కావడం, ఇతర జోక్యాలు తక్కువగా ఉండటంతో దక్షిణ ధ్రువం ఈ ప్రయోగానికి అత్యంత అనువైనదిగా నిరూపితమైంది. కొద్దికాలంలోనే ఆయన ఆలోచనకు ఇతర శాస్త్రవేత్తల మద్దతు లభించింది. అత్యంత శక్తిమంతమైన న్యూట్రినోలు చాలా అరుదుగా కనిపిస్తాయి కాబట్టి, వాటిని గుర్తించడానికి భారీ పరిమాణంలో మంచు అవసరం. ఈ క్రమంలోనే ఒక క్యూబిక్ కిలోమీటరు విస్తీర్ణంలో సెన్సార్లతో కూడిన 'ఐస్‌క్యూబ్ అబ్జర్వేటరీ'ని 2011లో పూర్తిచేశారు. కొద్ది కాలంలోనే పరిశోధకులు తొలిసారిగా అధిక శక్తి కలిగిన న్యూట్రినోలను గుర్తించారు. సౌర వ్యవస్థకు ఆవల నుంచి వస్తున్న న్యూట్రినోల ఆవిష్కరణను ప్రకటించి, విశ్వంలోని న్యూట్రినో మూలాలను వెతికే అన్వేషణకు మార్గం సుగమం చేశారు. "ఫ్రాన్సిస్ హాల్జెన్ ఒక అంతర్జాతీయ బృందానికి నాయకత్వం వహించి మనకు ఒక అద్భుతమైన పరికరాన్ని అందించారు. ఆయన పట్టుదల, శాస్త్రీయ దార్శనికత ఖగోళ శాస్త్రంలో ఒక కొత్త శకానికి దారితీశాయి" అని నోబెల్ కమిటీ ఫర్ ఫిజిక్స్ ఛైర్మన్ మార్క్ పియర్స్ ప్రశంసించారు. ఐస్‌క్యూబ్ ద్వారా లభించే సమాచారం విశ్వంలోని భయంకరమైన ప్రక్రియల గురించి కొత్త విషయాలను వెల్లడించడమే కాకుండా, మునుపెన్నడూ తెలియని ఖగోళ రహస్యాలను కూడా బహిర్గతం చేయగలదని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.

# ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడం తగదు!

## ట్రూఅప్ చార్జీల పేరుతో రూ.5,420 కోట్లు మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం: హరీశ్

**హైదరాబాద్, అక్టోబరు 6(ప్రజావినికిడి):**
దసరా, దీపావళి సమయంలో ప్రజలకు శుభవార్త చెప్పాల్సిన ప్రభుత్వం.. విద్యుత్తు బిల్లుల రూపంలో భారం మోపుతోందని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పేర్కొన్నారు. ట్రూఅప్ చార్జీల పేరుతో రూ.5,420 కోట్ల భారాన్ని వినియోగదారులపై మోపేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని పేర్కొన్నారు. విద్యుత్తు కొనుగోళ్లకు వెచ్చించిన మొత్తాన్ని వినియోగదారుల నుంచే వసూలు చేయడం ఎంతవరకు సమంజసం? ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు ఎందుకు మూల్యం చెల్లించాలి? అని ప్రశ్నించారు.

ఇప్పటికే విద్యుత్తు కోతలతో అల్లాడుతున్న ప్రజలపై భారం మోపడం సరికాదని, ట్రూ అప్ చార్జీల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు సంక్షోభానికి ఎల్‌నినో వంటి కారణాలను చూపించడం సరికాదన్నారు. భద్రాద్రి, యాదాద్రి, సింగరేణి థర్మల్ కేటీపీఎస్ వంటి విద్యుత్తు కేంద్రాలను సమర్థంగా నడపడం లేదని ఆరోపించారు. కాగా రూ.5,420 కోట్ల విద్యుత్తు భారాన్ని ప్రజలపై మోపే నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు.

# రాష్ట్రంలో 105 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

(మొదటి పేజి తరువాయి)

పనులను పరిశీలించారు. మునగాల మండలం ఎస్ఎంపేట శివారులో హరేరామ హరే కృష్ణ(అక్షయపాత్ర) ఫౌండేషన్ సహకారంతో రూ.9.60 కోట్లతో నిర్మిస్తున్న అత్యాధునిక వంటశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చింతలపాలెం మండలంలోని పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 105 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, ప్రపంచ స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇటువంటి పాఠశాలను ఒక్కటైనా నిర్మాణం చేయలేదని విమర్శించారు. సూర్యాపేట జిల్లాలోని 60వేల మంది విద్యార్థులకు అల్పాహారం పంపిణీకి హరే రామ, హరే కృష ఫౌండేషన్ వంటశాలను ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఎల్‌నివో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల వల్ల జల విద్యుత్ ఉత్పత్తి సుమారు 4వేల మెగావాట్లు తగ్గినా థర్మల్ విద్యుత్‌తో లోటును అధిగమిస్తూ గృహ వినియోగదారులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. గరిడేపల్లి ప్రాంతంలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాల గ్రామీణ పేద విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు.

# ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధి పునర్వ్యవస్థీకరణ

## కొత్తగా జోన్లు, డివిజన్లు, పోలీస్‌స్టేషన్లు మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల కేంద్రాలుగా విభజన



**హైదరాబాద్, అక్టోబర్ 6 (ప్రజావినికిడి):**
ఫ్యూచర్ సిటీ విస్తరణకు అనుగుణంగా పోలీసు వ్యవస్థను ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. కొత్తగా రెండు లా అండ్ ఆర్డర్ జోన్లు, 3 డివిజన్లు, పలు పోలీస్, ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల కేంద్రాలుగా పోలీసు యంత్రాంగాన్ని విస్తరించనుంది. కమిషనరేట్ పరిధిలో షాద్‌నగర్, చేవెళ్ల జోన్లు.. ఆమనగల్, కొత్తూరు, మొయినాబాద్ డివిజన్లు కొత్తగా రానున్నాయి. మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్లలో మహిళా పోలీస్‌స్టేషన్లతోపాటు ట్రాఫిక్ జోన్-1, 2ను ఏర్పాటు చేయనున్నారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పునర్వ్యవస్థీకరణకు సంబంధించి హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్ మంగళవారం జీఓ జారీ చేశారు. గతంలో ఉన్న పోలీస్ కమిషనరేట్లు, జిల్లాలు, జోన్లు, డివిజన్లు, సర్కిళ్లు, పోలీస్ స్టేషన్ల పరిధుల్లో మార్పులు చేస్తూ కొత్త పరిధులను ఖరారు చేశారు. కాగా కమిషనరేట్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొన్ని పోలీస్ స్టేషన్ల పేర్లను కూడా మార్చనున్నారు. కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ జోన్-1, 2ను ఏర్పాటు చేస్తారు. చేవెళ్ల, షాద్‌నగర్, మహేశ్వరం ట్రాఫిక్ డివిజన్లతో పాటు మొయినాబాద్, కొత్తూరు, ఆమనగల్ ప్రాంతాల్లో కొత్త ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్ జోన్-1 పరిధిలో మహేశ్వరం, కందుకూరు, ఇబ్రహీంపట్నం, మంచాల్, యాచారం, మీర్‌ఖాన్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ల పరిధులు ఉండనున్నాయి. ట్రాఫిక్ జోన్-2 పరిధిలో మొయినాబాద్, షాబాద్, అజీజ్‌నగర్, చేవెళ్ల, మోకిల, శంకర్‌పల్లి, షాద్‌నగర్, కొందుర్గ్, చౌదరిగూడెం తదితర పోలీసీసస్టేషన్‌ల పరిధులను చేర్చారు.

# ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు..

(మొదటి పేజి తరువాయి)

కోట్ల విలువైన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

గత నెలలో రాజధాని పరిధిలో రూ. 1,345 కోట్ల విలువైన పనులు పూర్తయినట్లు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలంటే పనుల వేగాన్ని మరింత పెంచాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం అమరావతిలో 152 ప్రాజెక్టులకు సంబంధించి సుమారు 41 వేల మంది కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని మంత్రి నారాయణ వివరించారు. వివిధ నిర్మాణ సంస్థలు చేపట్టిన పనుల పురోగతిని సీఎం స్వయంగా ఆరా తీశారు.

రాజధాని అభివృద్ధిలో కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టు పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చోటుచేసుకోకూడదని అధికారులకు

# వాయుసేన చీఫ్‌గా అశుతోష్ దీక్షిత్

**న్యూ ఢిల్లీ అక్టోబర్ 6 (ప్రజావినికిడి):**
భారత వైమానిక దళం (ఐఏఎఫ్) నూతన అధిపతిగా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ స్థానంలో బాధ్యతలు చేపట్టనున్నారు. దీనితో ఆయన భారత వాయుసేనకు 29వ అధిపతిగా నిలవనున్నారు.

నైపుణ్యం కలిగిన ఫైటర్ పైలట్ అయిన అశుతోష్ దీక్షిత్‌కు 3,500 గంటలకు పైగా యుద్ధ విమానాలను నడిపిన అపార అనుభవం ఉంది. ఆయన 1986 డిసెంబర్ 6న ఐఏఎఫ్ ఫైటర్ విభాగంలో కమిషన్ పొందారు. తన సుదీర్ఘ వృత్తి జీవితంలో మిరాజ్-2000, మిగ్ వేరియంట్లు, జాగ్వార్, కిరణ్, హాక్, తేజస్ వంటి అనేక రకాల యుద్ధ విమానాలను నడిపారు. ఆయన క్వాలిఫైడ్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా, ఎక్స్‌పెరిమెంటల్ టెస్ట్ పైలట్‌గా కూడా సేవలందించారు.

వైస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు, ఆయన చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా, సెంట్రల్ ఎయిర్ కమాండ్ చీఫ్‌గా కీలక బాధ్యతులు నిర్వహించారు. ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్ వంటి పలు కీలక సైనిక చర్యల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా పరమ విశిష్ట సేవా పతకం (2026), అతి విశిష్ట సేవా పతకం (2023) వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి.

ప్రస్తుతం భారత వాయుసేన ఆధునికీకరణ, యుద్ధ విమానాల సంఖ్య పెంపు దిశగా అడుగులు వేస్తోంది. ఈ తరుణంలో ఎయిర్ డిఫెన్స్, మానవరహిత యుద్ధ సామర్థ్యాల పెంపుదల, త్రివిధ దళాల మధ్య సమన్వయం వంటి అంశాలు ఆయన ముందున్న ప్రధాన సవాళ్లు. త్రివిధ దళాల్లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉన్న దీక్షిత్ నియామకం, ఈ లక్ష్యాల సాధనకు ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
బుధవారం 7 అక్టోబర్ 2026

# మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలి

## నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలి:ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..





**దిల్‌సుఖ్‌నగర్,(ప్రజావినికిడి):** జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ పరిధిలోని న్యూ దిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో గత కొన్ని రోజులుగా నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ, బ్యూటీషియన్, మెహందీ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన మహిళా సోదరీమణులకు సర్టిఫికెట్లను ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి కమల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒక మహిళ చేతిలో నైపుణ్యం ఉంటే ఒక కుటుంబం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని, ఒక కుటుంబం ఎదిగితే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు.మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలనే లక్ష్యంతో జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.
ఈ శిక్షణలో ప్రాథమిక స్థాయి నుంచి ఆధునిక కుట్టు నైపుణ్యాలతో పాటు బ్యూటీషియన్, మెహందీ వంటి ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే కోర్సుల్లో సమగ్ర శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు.
శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడంతో పాటు,తమ కుటుంబ ఆర్థిక అభివృద్ధికి బలమైన పునాది వేసుకునే అవకాశం పొందుతారని అన్నారు.
మహిళల నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి,యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు,నర్సిరెడ్డి,రాపోలు సుధాకర్,విశ్వ ప్రేమ్,శివాప్రకాష్, నాగలక్ష్మి,జయశ్రీ,శోభరాణి అలాగే ట్రైనర్లు సునీత,భానుప్రియశివబిందు, అర్చన,ట్రస్ట్ ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,శిక్షణ పొందిన మహిళలు,స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సైడ్ పిచ్చి మొక్కలు తొలగింపు



**వాజేడు,అక్టోబర్ 7,(ప్రజావినికిడి):** గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు గ్రామాలైన ఇప్పగూడెం, గుమ్మడిదొడ్డి, సుందరయ్య కాలనీ,రోడ్లకి ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చిరొట్టగడ్డి మొక్కలను సర్పంచ్ భరత్ కుమార్ అద్వర్యలో డోజర్ ద్వారా తొలగించడం జరిగింది గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ ప్రజల కోరోక మేరకు ఈ తొలగించడం జరిగింది అని సర్పంచ్ తెలిపారు.

# ఫతుల్ల గూడ సర్వే నెం.58 కాలనీ వాసులకు ఇండ్ల పట్టాలు తక్షణమే మంజూరు చేయాలి

## :సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు



**నాగోల్,(ప్రజావినికిడి):** సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఎల్బీనగర్ ఫతుల్లాగూడా 58వ సర్వే నెంబర్లలలో నివసిస్తున్న కాలనీవాసులకు ఇండ్ల పట్టాలు తక్షణమే మంజూరు చేయాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు డిమాండ్ చేశారు.సోషల్ జస్టిస్ పార్టీ సంయుక్త కార్యదర్శి సతీష్ మహాజన్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఎల్బీనగర్ నియోజకవర్గం లోని ఫతుల్లాగూడా 58 సర్వేనెంబర్ డిఎస్ఆర్ నగర్ లో బస్తీ దర్బార్ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలు బస్తీ దర్బారులో పార్టీ దృష్టికి తీసుకువచ్చారు. గత కొన్ని ఏళ్లుగా 75% నివాసితులకు ఇంటి స్థలాల పట్టాలు ప్రభుత్వం ఇవ్వడం లేదని వారు తెలిపారు. కాలనీలో ఉన్న ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్న విషయంపై రెవెన్యూ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ప్రజా ఉపయోగల కోసం గ్రంథాలయం రేషన్ షాప్ ఓపెన్ జిమ్ మహిళా భవన్ తక్షణమే ఏర్పాటు చేయాలని వారు అధికారులకు విన్నవించిన, సంబంధిత సామాజిక అవసరాలకు ప్రభుత్వ స్థలం ఉన్న కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు చెప్పారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, బస్తీలో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేంతవరకు పోరాటం చేస్తామని చెప్పారు. అంగన్వాడి కేంద్రం స్థానికంగా ఏర్పాటు చేయాలని అందులోనే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించాలని వారు కోరారు. బస్తి దావకాన నిర్మించి ఇవ్వాలని అడిగారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి విష్ణు చారి, ఉపాధ్యక్షులు మీనయ్య, సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కె.వి.గౌడ్,ప్రధాన కార్యదర్శి బాలాపూర్ బాలస్వామి, హైడ్రా ఏరియా ఇన్చార్జ్ వరంగల్ రమేష్, దివ్యాంగుల విభాగం అధ్యక్షులు ఎమ్మెస్ యాదవ్, అధికార ప్రతినిధి వేణుగౌడ్,రేరా విభాగం అధ్యక్షులు బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

# న్యాయకళాశాల సాధన లక్ష్యం

## భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయుటకై ప్రభుత్వానికి సిఫారసులు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ కు వినతి పత్రము అందజేత

**వాజేడు అక్టోబర్ 7,(ప్రజావినికిడి):** మంగళవారం నాడు గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేయుటకై ప్రభుత్వానికి సిఫార్సులు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ కు గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ.పూనెం సాయి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ,
5వ షెడ్యూల్ భూభాగమైన భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేస్తే,ఆదివాసి యువతకు ఆదివాసి చట్టాలపై జీవోలపై అవగాహన ఉంటుందని వారు అన్నారు.స్వతంత్ర అనంతరం ఆదివాసిలకు ఏజెన్సీ చట్టాలు తెలియకపోవడం కారణంగా చరిత్రత్మక మైన అన్యాయం జరుగుతుందని వారు అన్నారు.శతాబ్దాలుగా భూమిపై అడవిపై నీటి హక్కులు కావాలని పోరాటాలు చేస్తున్నారని.ఆ పోరాట ఫలితంగా కొన్ని చట్టాలు



వచ్చినప్పటికీ వాటిని అమలు చేయాలని,అడిగే అవగాహన లేకపోయిందని తమ భూములు గిరిజనేతరులు అక్రమిస్తుంటే, న్యాయం కావాలని,న్యాయ స్థానాలను ఆశ్రయించే జ్ఞానం లేదని అవేదన వ్యక్తం చేశారు. అరకొర విద్య ఉన్నప్పటికీ హక్కులు చట్టాలను అమలు చేయమని పాలకులను అడగలేని దుస్థితిలో ఆదివాసీ సమాజం ఉందని అన్నారు.శ్రీ కోనేరు రంగారావు కమీషన్ రిపోర్టు ప్రకారం ఎనిమిది లక్షల 70 వేల ఎకరాల ఆదివాసీల భూమి అన్ని అన్యాక్రాంతం అయిందని వారు అన్నారు.అది నేటికీ తొమ్మిది లక్షల ఎకరాలకు చేరిందనీ,ఈ భూములను వెనక్కి తీసుకునే ఆలోచన కూడా ప్రభుత్వానికి లేదని అన్నారు.రాజ్యాంగం 5వ షెడ్యూల్ ఆదివాసీలను పరిరక్షించే అనేక చట్టాలు ఉన్నప్పటికీ,వాటిని పూర్తి స్థాయిలో అమలు చేసి పరిస్థితి లేదని అవేదన వ్యక్తం చేశారు.గిరిజన ఉప ప్రణాళిక పేరుతో వేల కోట్ల రూపాయలు ఆదివాసీల అభివృద్ధి కోసం కేటాయించినప్పటికీ అవి ఆదివాసి గుడేలకు చేరడం లేదు,వాటిని ప్రశ్నించే పరిస్థితి ఆదివాసీలకు లేదనీ, ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి అంటే,వాళ్లకు ప్రశ్నించే తత్వం కావాలినీ,అది న్యాయవిద్య సాధ్యమని అన్నారు.వారికి న్యాయవిద్యను చెరువ చేయుటకు భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేయుటకై ప్రభుత్వానికి సిఫార్సులు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ను ఈ సందర్భంగా కోరారు.గోండ్వానా సంక్షేమ పరిషత్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టుచప్పుడు కాకుండా పెట్రోల్ దందా.?

## ఘట్కేసర్ నుంచి మల్లాపూర్ వరకు పెట్రోల్ చోరీ ముఠాల హల్‌చల్..

## కంపెనీ ట్యాంకర్ల నుంచే పెట్రోల్ మాయం..

## అక్రమంగా విక్రయిస్తున్నారన్న ఆరోపణలు..

## సివిల్ సప్లై, పోలీసుల నిఘా ఎక్కడ.? అధికారులపై పెట్రోల్ మాఫియా ధీమా..

**హైదరాబాద్, (ప్రజావినికిడి):** నగర శివారు ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా పెట్రోల్ అక్రమ దందా జోరుగా సాగుతోందన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఘట్కేసర్, పోచారం, జోడిమెట్ల, మల్లాపూర్, మేడిపల్లి ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని కంపెనీలకు చెందిన పెట్రోల్ ట్యాంకర్ల నుంచి ఇంధనం చోరీ చేసి,అనంతరం దానిని అక్రమంగా విక్రయిస్తున్న ముఠాలు ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదయం వేళల్లో రహస్య ప్రదేశాల్లో ట్యాంకర్లను నిలిపి ఇంధనం యదేచ్ఛగా తీస్తున్నారన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.
కంపెనీల నుంచి పెట్రోల్ బంకులకు సరఫరా కావాల్సిన ఇంధనం మార్గమధ్యంలోనే మాయమవుతుందా.? ట్యాంకర్ల నుంచి అక్రమంగా పెట్రోల్‌ను బయటకు తీసి ఎవరు కొనుగోలు చేస్తున్నారు.? ఎక్కడ నిల్వ చేస్తున్నారు.? ఎలాంటి వాహనాల్లో తరలిస్తున్నారు.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కొందరు వ్యక్తులు ఈ అక్రమ ఇంధనాన్ని తక్కువ ధరకు అందిస్తూ దందాను విస్తరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

### అధికారులు రారు.. మమ్మల్ని ఏం చేయలేరు..?

పెట్రోల్ దందా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల్లో కొందరు మీడియా సిబ్బంది ఉన్నారన్న విమర్శలు ఉన్నాయి. మాఫియా ముఠాలకు అధికారుల తనిఖీలపై ఏమాత్రం భయపడటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు ఎప్పుడు వస్తారు.? వచ్చినా మాకు ఏమీ చేయలేదు. వాళ్లకు కావలసింది ప్రతినెలా ఇస్తున్న అన్న ధీమాతో అక్రమ వ్యాపారం సాగుతోందన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితి నిజమైతే సివిల్ సప్లై,పోలీసు శాఖల్లోని కొందరు అధికారుల నిర్లక్ష్యం లేదా పర్యవేక్షణ లోపాలపై అనుమానాలు మరింత బలపడుతున్నాయి.

### సివిల్ సప్లై నిఘా ఏదీ.?

పెట్రోలియం ఉత్పత్తుల అక్రమ నిల్వలు,అక్రమ




విక్రయాలపై పోలీసు,సివిల్ సప్లై అధికారులు నిఘా పెట్టాల్సి ఉన్నప్పటికీ శివారు ప్రాంతాల్లో జరుగుతున్న దందాపై అధికారులు దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ట్యాంకర్లు ఎక్కడ ఆగుతున్నాయి.? సరఫరా మార్గంలో ఎక్కడ ఇంధనం మాయమవుతోంది.? అనుమానాస్పదంగా పెట్రోల్ నిల్వ చేస్తున్న ప్రదేశాలు ఎక్కడ ఉన్నాయి.? అనే విషయాలపై అధికారులకు పూర్తి సమాచారం ఉండి కూడా దాడులు చేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఉన్నత అధికారుల చేరువతో ఇప్పటికైనా సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

### పోలీసుల పాత్రపై ప్రశ్నలు

ఇంత పెద్ద స్థాయిలో అక్రమ దందా జరుగుతుందన్న ఆరోపణలు వస్తున్నప్పుడు స్థానిక పోలీసుల నిఘా వ్యవస్థ ఏమి చేస్తోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఉదయం వేళల్లో ట్యాంకర్ల కదలికలు, అనుమానాస్పదంగా ఇంధనం తరలించే వాహనాలు, అక్రమ నిల్వ కేంద్రాలపై తనిఖీలు నిర్వహిస్తే అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అయినా పోలీసులు మౌనం వహించడం ఎంతవరకు సమంజసం.

### ప్రజల భద్రతతో చెలగాటమా.?

అక్రమంగా సేకరించిన పెట్రోల్‌ను ఎక్కడ పడితే అక్కడ నిల్వ చేయడం, సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా తరలించడం జరిగితే భారీ అగ్ని ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉంది. లాభాల కోసం ఇంధనంతో ఆటలాడుతూ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
ఘట్కేసర్ నుంచి మల్లాపూర్ వరకు ఆరోపణలు వినిపిస్తున్న ప్రాంతాలపై సివిల్ సప్లై, పోలీస్,రెవెన్యూ, సంబంధిత పెట్రోలియం అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ట్యాంకర్ల నుంచి ఇంధనం మాయం అవుతోందన్న ఆరోపణలపై కంపెనీలు కూడా అంతర్గత విచారణ చేపట్టి, సరఫరా పరిమాణాలు,డెలివరీ రికార్డులను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.పెట్రోల్ చోరీ వెనుక ఉన్నది ఎవరు.? అక్రమంగా కొనుగోలు చేస్తున్నది ఎవరు.? అధికారుల కళ్ల ముందే దందా సాగుతోందా.? లేక అధికారుల నిఘా వైఫల్యమే కారణమా.? అన్న ప్రశ్నలకు సంబంధిత శాఖల సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి,బాలికల పాఠశాలలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశం





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా పరిపాలన విభాగం అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి షాద్‌నగర్ పట్టణంలో మంగళవారం ఆకస్మిక పర్యటన జరిపారు.ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల,పట్టణ ప్రాంత నిరాశ్రయుల కేంద్రలను ఆమె స్వయంగా సందర్శించి,క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు.

**రోగులకు మెరుగైన వైద్యం అందించాలి**

ముందుగా షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న అదనపు కలెక్టర్,ఆసుపత్రి ఉద్యోగుల రికార్డులు పరిశీలన చేసి,అక్కడి వివిధ వార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల గురించి అక్కడికి వచ్చిన రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సర్కార్ దవాఖానాకు వచ్చే ప్రతి పేషెంట్‌కు నాణ్యమైన వైద్యం అందాలని,అవసరమైన మందులు, సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు.రోగుల పట్ల వైద్యులు,సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి సేవలు అందించాలని ఆదేశించారు.

**విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదవాలి**

అనంతరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి సందర్శించారు.క్లాస్ రూమ్‌లను పరిశీలించి విద్యార్థినులతో ముచ్చటించారు.పాఠశాలలో కల్పిస్తున్న వసతులు, విద్యాబోధన తీరుపై విద్యార్థినులను వివరాలు అడిగారు.విద్యార్థినులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, క్రమశిక్షణతో పాటు బలమైన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా సంగ్రహణాత్మక మూల్యాంకన కేంద్రాన్ని సందర్శించారు.

**పట్టణ ప్రాంత నిరాశ్రయుల కేంద్రం సందర్శన**

అదేవిధంగా పట్టణ ప్రాంత నిరాశ్రయుల కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ కిరణ్మయి వంటగదిని,విశ్రాంతి రూములను,పరిశీలన చేసి రికార్డులను పరిశీలించారు.ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమాల్లో అడిషనల్ కలెక్టర్‌తో పాటు షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,తహసిల్దార్ నాగయ్య మరియు ఇతర శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# షాద్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధిపై అదనపు కలెక్టర్ కిరణ్మయి కీలక సమీక్ష సమావేశం..

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని ఫరూఖ్‌నగర్ మండలంలోని ఓ గార్డెన్‌లో నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై అధికారులు సమీక్షించారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా పరిపాలన విభాగం అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ,గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.నీరు ఎంతో విలువైనదని,భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు నీటి వనరులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.డీఎస్ఆర్‌లో సమయం నమోదు,ఫొటోల అప్‌లోడ్ విధానంపై అధికారులకు అవగాహన కల్పిస్తూ,ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు




సంబంధించిన వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు.సమావేశంలో పౌర సేవలు, జలసిరి కార్యక్రమాలు, వ్యవసాయ కుంటలు,ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.గ్రామాల్లో భూగర్భ జలాల పెంపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్డబ్ల్యూఎం) నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం, తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం,వ్యర్థాల విభజనలో నాలుగు రకాల విధానాన్ని పాటించడం,తడి వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ వంటి అంశాలపై చర్చించారు. గ్రామపంచాయతీల్లో రికార్డుల నిర్వహణ,ఆస్తి పన్ను వసూళ్లు, నర్సరీల నిర్వహణ, వనమహోత్సవం,విబిజి రాంజీ, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం తదితర అంశాలపై కూడా సమీక్ష చేపట్టారు.పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, ప్రజలకు అవసరమైన సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి,డీపీఓ సురేష్ మోహన్,డీఎల్‌పీఓ వరలక్ష్మి, డీఆర్‌డీఓ శ్రీలత, అడిషనల్ డీఆర్‌డీఓ సుభాషిణితో పాటు ఫరూఖ్‌నగర్, కొత్తూరు, నందిగామ, కేశంపేట, చౌదరిగూడ,కొందుర్గు మండలాల ఎంపీడీఓలు, మండల పంచాయతీ అధికారులు, ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అవంతి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు..

## విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకుంటేనే ఉన్నత అవకాశాలు.. ఉస్మానియా వీసీ కుమార్..







**ఎల్బీనగర్,(ప్రజావినికిడి): అక్టోబర్ 6,**
అవంతి డిగ్రీ,పీజీ కళాశాల బర్కత్పురా, నారాయణగూడ, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లకు చెందిన ఫ్రెషర్స్ డే వేడుకలను హైదరాబాద్ నాగోల్‌లో ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. 'ఉమాంగ్-2ఖ26' పేరుతో నిర్వహించిన ఈ వేడుకల్లో జూనియర్, సీనియర్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్ మోలుగరం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అవంతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు అవంతి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వీసీ కుమార్ మోలుగరం మాట్లాడుతూ, విద్యార్థులు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. టెక్నాలజీ అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్యతో పాటు స్కిల్ బేస్డ్ ఎడ్యుకేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు.అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఏ డిగ్రీ కోర్సు చదివినా తమకు నచ్చిన వృత్తిలో రాణించగలరని అన్నారు. అవంతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ గత 35 ఏళ్లుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది విద్యార్థులకు విద్యను అందించిందని తెలిపారు.రాబోయే రోజుల్లో అవంతి గ్రూప్‌ను యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని అవంతి శ్రీనివాస్ వెల్లడించారు. తమ విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులకు అధిక స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే విద్యా విధానంలో ప్రధాన లక్ష్యమని తెలిపారు.చదువుతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాలతో పాటు వ్యాపార అవకాశాలను కూడా అందిపుచ్చుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. గత 35 ఏళ్లుగా నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, కళాశాలల బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.

# గాంధీ జయంతి రోజున దళిత మహిళపై దాడి..

## దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న టిడిపి నేత బక్కని నరసింహులు.

**నల్లగొండ,(ప్రజావినికిడి):** జిల్లాలోని చింతపల్లి మండలం పీ.కే మాలేపల్లి గ్రామంలో గాంధీ జయంతి రోజున మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడుతున్న వీఓఏ మాధవిపై గ్రామ మాజీ సర్పంచ్ భర్త అమర్నాథ్ గౌడ్ దాడికి పాల్పడ్డారని టీడీపీ పార్టీ దృష్టికి తీసుకువచ్చిన మాధవి, సమావేశంతో సంబంధం లేని వ్యక్తి వచ్చి తనను దుర్భాషలాడుతూ కొట్టి కిందపడేసి తన్నినట్లు మాధవి టీడీపీ నేతలకు ఫిర్యాదు చేసిందని తెలిపారు.ఈ ఘటనపై న్యాయం చేయాలని ఆమె అధికారులను కోరినట్లు పేర్కొంది.మహిళా సంఘాల కార్యక్రమాల్లో గతంలో (విఓఏ)మాధవి రెండుసార్లు రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్నట్లు టీడీపీ నేతలు తెలిపారు. అయితే సంఘాల కార్యక్రమాల్లో అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలతో ఆమెను సస్పెండ్ చేయగా,హైకోర్టును ఆశ్రయించడంతో సస్పెన్షన్‌ను రద్దు





చేసిందని పేర్కొన్నారు. అయినప్పటికీ విధుల్లో కొనసాగేందుకు అధికారులు అనుమతించడం లేదని మాధవి తెలిపినట్లు వెల్లడించారు.గాంధీ జయంతి రోజున దళిత మహిళపై దాడి ఆరోపణలు రావడం ఆందోళనకరమని టీడీపీ పేర్కొంది.ఘటనకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి,కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరింది.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ పార్టీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి,బంటు వెంకటేశ్వర్లు, పోలంపల్లి అశోక్, వస్కుల కృష్ణయ్య,గూడెపు రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# 75వ తెన్నేటి సుధాదేవి జయంతి వేడుకలు



**చిక్కడపల్లి, (ప్రజావినికిడి):** ప్రముఖ రచయిత్రి డా.తెన్నేటి సుధాదేవి 75వ జయంతి వేడుకలను చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో సుధా రామరాజు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధా దేవి రచించిన కథను శ్రీజ సాదినేని నాటకీకరణ చేసి శ్రీ జయా ఆర్ట్స్ సంస్థ ద్వారా ప్రదర్శించారు. ఆడపిల్లలపై అనునిత్యం జరుగుతున్న అత్యాచారాలకు బలైన ఆడపిల్లలు పరువు కోసమో, పిరికితనం తోనో భయపడి బైటికి చెప్పుకోలేక,ఆ ఘటనను మర్చిపోలేక ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యంగా పోరాడి దోషులను శిక్షించాలనే సందేశంతో సాగిన అరవింద నాటిక ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది. శ్రీజ సాదినేని అరవిందగా నటించి దర్శకత్వం వహించిన ఈ నాటికలో శశిధర్ ఘణపురం,డా. కృష్ణారెడ్డి, ఇందిరా మహేష్, అఖిల్ శ్రీవత్స అద్భుతంగా నటించి నాటికను రక్తి కట్టించారు. ఎందరో ప్రముఖులు, విద్యావేత్తలు నాటికను తిలకించి ప్రశంసించారు.అనంతరం నటీ నటులను జ్ఞాపికలతో సత్కరించారు.

# పెబ్బేరు వేదికగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు

## షాద్ నగర్ మునిసిపాలిటీ అధ్యక్షులు ఉప్పరమోని రాములు



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**తెలంగాణ రాజ్యాధికార పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఎమ్మె సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పెబ్బేరు వేదికగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు.పార్టీలో చేరిన ఉప్పర మోనీ రాములు ముదిరాజ్,బీఎస్పీ జిల్లా నాయకులు గుండ్ల శ్రీనివాస్ ముదిరాజ్,గుళ్ళ హరిప్రసాద్,గడీల అంజయ్య తదితరులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు,బీసీ సంఘాల ప్రతినిధులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. బీసీల రాజకీయ హక్కులు, రాజ్యాధికారమే లక్ష్యంగా సాగుతున్న పాదయాత్రకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం స్థానిక తమ సమస్యలను తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లారు.

# కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ చంద్రశేఖర్



**జిల్లేడు చౌదరి గూడెం,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లేడు చౌదరిగుడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 7 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్ లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.జిల్లేడు చౌదరిగుడా మండలం నుంచి 7 మంది లబ్ధిదారులు ఈ చెక్కులను అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ,ఆడపడుచుల వివాహాల కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పథకానికి సంబంధించి ప్రతిపక్షాలు కుట్రలు పని పథకం ఆగిపోయేందుకు ప్రయత్నించారని,కానీ ప్రభుత్వం అడ్డంకులను అధిగమించి ఈ పథకాన్ని కొనసాగిస్తుందని వెల్లడించారు.నిరుపేదలకు ప్రయోజనాలు చేకూర్చే పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతకాలం ఎవరూ అడ్డుకోలేరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# రూ.100 పెట్టు.. స్మార్ట్ కార్డు పట్టు..

**రేషన్ కార్డు కావాలంటే రూ.100 ఇవ్వాల్సిందేనా.?**

**సివిల్ సప్లై అధికారులు,డీలర్ల కుమ్మక్కుపై ప్రజల ఆరోపణలు..**

**రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు ఎక్కడ.? డీలర్ల చేతుల్లో స్మార్ట్ కార్డులు ఎందుకు.?**

**సికింద్రాబాద్ సర్కిల్9లో వసూళ్ల దందాపై ఉన్నతాధికారులు స్పందించాలి..**






**సికింద్రాబాద్, (ప్రజావినికిడి):** పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ సదుపాయమే కొందరికి వసూళ్ల మార్గంగా మారిందా.? స్మార్ట్ రేషన్ కార్డు చేతికి రావాలంటే రూ.100 చెల్లించాల్సిందేనంటూ సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. పౌరసరఫరాల శాఖ సర్కిల్9 పరిధిలో రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించాల్సి ఉండగా,కార్డు పంపిణీ బాధ్యతలో ఉన్న అధికారుల స్థానంలో డీలర్ల చేతుల్లోనే స్మార్ట్ కార్డులు కనిపిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. వంద రూపాయలు పెట్టు,స్మార్ట్ కార్డు పట్టు.. అన్నట్టుగా పరిస్థితి మారిందని పలువురు వాపోతున్నారు. నిజంగా ఎలాంటి అధికారిక రుసుము లేకపోతే ప్రజల నుంచి డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### ఇన్‌స్పెక్టర్లు ఎక్కడ.?

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో సిబ్బంది, సంబంధిత అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో వారు కనిపించకుండా డీలర్లే అన్నీ తామై వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. డీలర్లకు సహకరించడం అధికారుల విధియా.? లేక ప్రజలకు సేవ చేయడమా.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.మెట్టుగూడ ప్రాంతంలో 100 రూపాయలు ఇస్తేనే స్మార్ట్ రేషన్ కార్డు ఇస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల పర్యవేక్షణ లోపిస్తే డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించే అవకాశం ఉంటుందని, చివరకు నష్టపోయేది పేద ప్రజలేనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డు కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే సామాన్యుడి నిస్సహాయతను ఆసరాగా చేసుకుని ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ఎమ్మెల్యే దృష్టి సారించాలి

సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కూడా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. రేషన్ కార్డు వంటి ప్రాథమిక ప్రభుత్వ సేవలోనే డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు రావడం ప్రజాస్వామ్య పాలనకు మచ్చగా మారుతుందని అంటున్నారు. అదేవిధంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉండవలసిన కార్యాలయం నాంపల్లికి మార్చడంతో ప్రజలకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇక్కడ వృధాగా ఉన్న అనేక కమ్యూనిటీ హాల్ లను వినియోగించే విధంగా ఎమ్మెల్యే చొరవ తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

### కార్యాలయం దూరం.. ఫిర్యాదు చేయాలంటే అన్ని ఇబ్బందులే..

సికింద్రాబాద్‌లో ఉండాల్సిన సివిల్ సప్లై కార్యాలయాన్ని నాంపల్లికి మార్చడంతో స్థానిక ప్రజలకు మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ సమస్యను చెప్పుకోవడానికి, ఫిర్యాదు చేయడానికి దూర ప్రాంతానికి వెళ్లాల్సి రావడంతో చాలామంది వెనుకడుగు వేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ఒకవైపు రేషన్ కార్డు కోసం ఇబ్బందులు, మరోవైపు ఫిర్యాదు చేయాలంటే కార్యాలయం దూరం..దీంతో మధ్యలో ప్రజలే నలిగిపోతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఉన్నతాధికారులు విచారణ జరపాలి

సర్కిల్9 పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కార్డులు ఎవరి వద్దకు వచ్చాయి.? ఎవరికి పంపిణీ చేశారు.? లబ్ధిదారుల నుంచి ఎలాంటి డబ్బులు తీసుకున్నారా.? తీసుకుంటే ఎవరి ఆదేశాలతో తీసుకున్నారు.? అనే అంశాలపై ఉన్నత అధికారులు పారదర్శకంగా విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.
ప్రభుత్వం ఉచితంగా అందించాల్సిన సేవలకు ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. సివిల్ సప్లై శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సికింద్రాబాద్ సర్కిల్9లో వసూళ్ల దందా జరుగుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై విచారణకు ఆదేశిస్తారా.? లేక ప్రజల ఫిర్యాదులు కూడా ఫైళ్లలోనే పడి ఉంటాయా.? అనేది వేచి చూడాల్సిందే.

## సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్.. 100 మందికి పైగా ఏజెంట్లు అరెస్ట్!

**, అక్టోబర్ 6 (ప్రజావినికిడి):** సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ముఠాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉక్కుపాదం మోపింది. గత రెండు వారాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు దక్షిణ రాష్ట్రాల్లో చేపట్టిన మెగా ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఏజెంట్లను అరెస్టు చేసింది. సైబర్ మోసగాళ్లకు 'మ్యూల్' బ్యాంకు ఖాతాలు, కేవైసీ పత్రాలు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలపై వీరిని అదుపులోకి తీసుకున్నారు.
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బ్యూరో ప్రత్యేక బృందాలు సోదాలు నిర్వహించాయి. నిందితుల నుంచి మ్యూల్ ఖాతాలకు సంబంధించిన డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా నమోదైన అనేక సైబర్ క్రైమ్ కేసులతో ఈ నెట్‌వర్క్‌కు



సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యుడిని మోసం చేసి రూ. 11 కోట్లు కాజేసిన కేసు దర్యాప్తులో ఈ అరెస్టులు కీలకంగా మారాయి. బాధితుడి నుంచి దోచుకున్న డబ్బును ఈ మ్యూల్ ఖాతాల్లోకే బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారందరినీ ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ మోసాల వెనుక దుబాయ్, ఇతర దేశాల్లోని సైబర్ నేరగాళ్ల హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.
ఆన్‌లైన్ మోసాల ద్వారా సంపాదించిన డబ్బును దాచిపెట్టడానికి, తరలించడానికి సైబర్ నేరగాళ్లు ఈ మ్యూల్ ఖాతాలను ఉపయోగిస్తుంటారు. ఫిషింగ్, పెట్టుబడి మోసాల ద్వారా కొల్లగొట్టిన డబ్బును అసలు సూత్రధారులెవరో తెలియకుండా చేసేందుకు ఈ ఖాతాలు మాధ్యమంగా పనిచేస్తాయి. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసి, ప్రధాన నిందితులను గుర్తించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## ఎన్నికల కమిషన్‌కు విశ్వసనీయత ఉందా?



**, అక్టోబర్ 6 (ప్రజావినికిడి):** గత 10 నెలల్లో 14 సార్లు, ఎన్నికల ప్రక్రియ అమలు విషయంలో, ఇసిఐఎన్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులతోసహా, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో విభేదించారని 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' దర్యాప్తు వెలుగులోకి తెచ్చినప్పటికీ, అధికార బిజెపి దీనిని 'ఏకగ్రీవ నిర్ణయాలకు దారితీసే సంస్థాగత చర్చలలో ఒక సాధారణ భాగం' అని పేర్కొంటూ దాని తీవ్రతను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేసింది. ఈ విషయమై ప్రతిపక్షాల ఆందోళనను రాజ్యాంగ సంస్థలపై దాడిగా అభివర్ణించి ప్రయత్నం చేస్తున్నారు. పైగా, ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవలేనివారు, వరుసగా ఓటమికి గురవుతున్న వారు ఎన్నికల వ్యవస్థనే ప్రశ్నిస్తున్నారని అంటూ విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగంపై దాడిగా చిత్రీకరిస్తున్నారు.ఈ విషయమై పార్లమెంట్‌లోగాని, మీడియా సమావేశంలో గాని, మరే బహిరంగ వేదికలపై గాని చర్చించే సాహసం చేయలేని నేతలు అధికార పార్టీ నాయకులతో మీడియా సమావేశాలలో ప్రతిపక్షాలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఒకే రోజు బిజెపి ముఖ్యమంత్రులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, పలువురు కేంద్ర మంత్రులు దేశవ్యాప్తంగా ఈ విషయంలో ప్రతిపక్షాలను విమర్శిస్తూ ఒకే విధమైన ప్రకటనలు చేయడం గమనిస్తే అధికార పక్షం ఓ విధమైన ఆత్మరక్షణలో పడినట్లు స్పష్టం అవుతుంది. సిఇసి జ్ఞానేశ్ కుమార్‌పై దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనలు, ఆందోళనల అణచివేతకు ప్రభుత్వం పాల్పడుతున్న నిరంకుశ వైఖరులను గమనిస్తుంటే కేంద్ర ప్రభుత్వం అసహనంగా వ్యవహరిస్తున్నట్లు వెల్లడి అవుతుంది.

# నకిలీ మందుల కట్టడి ఎక్కడ?

**, అక్టోబర్ 6 (ప్రజావినికిడి):** కరోనా మహమ్మారి వ్యాపించిన సమయంలో 202122 లో కొవిషీల్డ్ వ్యాక్సిన్ దుష్ప్రభావంతో దాదాపు ఎనిమిది మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయిన భయంకర సంఘటన తెలిసిందే. దీనిపై ఆ కుటుంబాలు న్యాయపోరాటం సాగించాయి. అలాగే ఆస్ట్రాజెనెకా తయారు చేసిన ఈ వ్యాక్సిన్‌ను మార్కెట్‌నుంచి తొలగించవలసి వచ్చింది. సరైన పరీక్షలు లేకుండానే ఈ వ్యాక్సిన్‌ను మార్కెట్ లోకి తీసుకు వచ్చారన్న ఆరోపణలు వచ్చాయి. ఔషధాల నాణ్యతపై సమగ్ర పరిశీలన, పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి దుర్ఘటనలు జరుగుతుంటాయి. దేశంలో ప్రస్తుతం నకిలీ, నాసిరకం, కల్తీ లేదా కాలం చెల్లిన మందులకు సంబంధించిన సమస్యలు విపరీతంగా ఉంటున్నాయి. ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్ (ప్రపంచ ఔషధ కేంద్రం)గా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకున్నప్పటికీ దానికి తగిన స్థాయిలో కఠినమైన పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, వ్యవస్థలు అమలు కావడం లేదు.ఇవి 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంపై ఉన్న నిబ్బరాన్ని దెబ్బతీస్తున్నాయి. మందుల నాణ్యత వల్లనే రోగుల జీవితాలు ఊపిరిపోసుకుంటాయి. నకిలీ మందులతో ప్రాణాలు పోతాయి. ఇటీవల కలుషితమైన దగ్గు మందుల (కఫ్ సిరప్స్) కారణంగా దేశం లోనే కాకుండా ప్రపంచం లోని ఇతర ప్రాంతాల్లో కూడా మరణాలు సంభవించడం ఎంతో ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో బెంగళూరు లోని నకిలీ మందుల రాకెట్ బయటపడడం సంచలనం కలిగించింది. కర్ణాటకలో దాదాపు 90కి పైగా ఆస్పత్రులు, క్లినిక్‌లు, మెడికల్ షాపులకు నకిలీ ప్రాణరక్షణ మందులు సరఫరా చేసిన రాకెట్ బయటపడింది. బెంగళూరు లోని ఒక ఫార్మసీతో కుమ్మక్కై ఇదంతా సాగించినట్టు అధికారులు గుర్తించగలిగారు.ఈ నకిలీ మందుల్లో పెద్ద మొత్తం హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ లోని కొన్ని ప్రాంతాల నుంచి సరఫరా అయినట్టు వెల్లడైంది. ఈ రాకెట్ నడుపుతున్న వారిలో ఇప్పటివరకు ఐదుగురిని అరెస్టు చేశారు. అసలు సూత్రధారి అజర్‌బైజాన్‌లో తలదాచుకున్నట్టు



తెలుస్తోంది. ఆగస్టు 18న బెంగళూరు శివారు బిడాది సమీపంలో ఒక ఫామ్ హౌస్‌పై పోలీసులు, ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడి చేసి రూ. 4.91 కోట్ల విలువైన కాలం చెల్లిన మందులను పట్టుకున్నారు. ఈ నకిలీ మందులను ప్రపంచ వ్యాప్తంగా పేరున్న ప్రముఖ ఫార్మా కంపెనీల పేర్లతో కొత్త ప్యాకెట్లలో తిరిగి ప్యాక్ చేసి విక్రయిస్తున్నారని బయటపడింది. ఈ రాకెట్ కర్ణాటక రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా ఎంతవరకు విస్తరించిందో తెలియాల్సి ఉంది.ఈ స్కామ్‌లో ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ఈ నకిలీ మందుల్లో అత్యధిక భాగం 'సెఫియావిజెంట్ 2.5 ఇంజెక్షన్' ఉండడం, దీనిని క్యాన్సర్‌కు సంబంధించిన అత్యవసర చికిత్సలో కీలకమైన మందుగా ప్రచారం చేయడం గమనార్హం. మొత్తం ఈ ఇంజెక్షన్ వైల్స్ 5640 వరకు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 3.38 కోట్లు. మొత్తం రూ. 4.91 కోట్ల విలువైన నకిలీ మందుల స్వాధీన వ్యవహారంలో ఇదే ప్రధాన భాగం. ఈ వయల్స్ నకిలీ, ధ్రువీకరణ లేని తయారీ సంస్థలకు సంబంధించినవిగా, అలాగే వాటిపై నకిలీ లేబుళ్లు ఉండడం, గడువు ముగిసిపోయిన పదార్థాలను ఉపయోగించడం వంటి అక్రమాలు గుర్తించబడ్డాయి. దీంతో ఆరోగ్య అధికారులు ఈ మందుల బ్యాచ్ నంబర్లను అధికారిక పోర్టళ్లలో బ్లాక్ చేశారు. తద్వారా వాటి వినియోగాన్ని అడ్డుకోగలిగారు. దీనిపై కర్ణాటక ఆరోగ్యమంత్రి యుటి ఖాదర్ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ లోని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్‌కు లేఖ రాశారు.ఈ రాకెట్‌కు సంబంధించిన కచ్చితమైన స్వరూపం, పరిధి, ఏయే ప్రాంతాలకు విస్తరించిందో గుర్తించడానికి కర్ణాటకలో కొనసాగుతున్న సిట్ దర్యాప్తునకు సహాయపడేందుకు కేంద్ర స్థాయి డ్రగ్ పర్యవేక్షణ అధికారులను పంపించాలని కోరారు. ఈ రాకెట్‌తో అంతర్రాష్ట్ర సంబంధాలు ఉన్నాయా? అన్న కోణం లోనూ దర్యాప్తు సాగుతోంది. ఔషధాల సరఫరా వ్యవస్థ మొత్తాన్ని సమగ్రంగా పరిశీలిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఈ మందులను కొనుగోలు చేసి, వినియోగించిన తీరుపైనా దృష్టి సారించారు. అక్రమ మార్గాల ద్వారా మందులు ప్రైవేట్ ఆస్పత్రులకు ఎలా చేరాయి? ఈ వ్యవహారంలో ప్రైవేట్ ఆస్పత్రుల నెట్‌వర్క్ లోని కొందరి ప్రమేయం ఏమైనా ఉందా? అనే అంశాలపై కూడా అధికారులు విచారణ జరుపుతున్నారు.స్కామ్‌స్టర్లు ఎలాంటి భయం లేకుండా ఇంతకాలం కార్యకలాపాలు సాగించడం, మార్కెట్‌లో ఉన్న ఔషధాల నాణ్యతపై జరుగుతున్న తనిఖీలు ఎంతవరకు విశ్వసనీయంగా ఉన్నాయనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఈ ఆందోళన కేవలం ప్రపంచంలో మూడవ స్థానంలో ఉన్న భారత దేశపు రూ. 4.72 లక్షల కోట్ల విలువైన ఔషధ పరిశ్రమపై అపవాదులు రావడం, అలాగే 2.74 లక్షల కోట్ల విలువైన ఔషధాల ఎగుమతులకు ముప్పు ఏర్పడడం వరకే పరిమితం కాదు. దీనికంటే ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, దేశం లోని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకం దెబ్బతినే పరిస్థితి ఏర్పడడం. ఇలాంటి మోసాలను, అక్రమ కార్యకలాపాలను బయటపెట్టి అరికట్టే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే. నేరాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించడంతోపాటు, భవిష్యత్తులో ఇలాంటి దందాలకు పాల్పడకుండా పటిష్టమైన నిరోధక చర్యలు తీసుకోక తప్పదు.

## 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం



**, అక్టోబర్ 6 (ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు. ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృమూర్తుల ఆమోదంతోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభమైన స్త్రీశక్తి పథకం, 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలను పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారంటే ఈ పథకం వారి జీవితాల్లో ఎంతగా భాగమైపోయిందో అర్థమవుతోంది" అని తెలిపారు.చదువుకునే విద్యార్థినులు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, రోజువారీ ఉపాధి కోసం ప్రయాణించే వారికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శక్తినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించి, తమ అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించే భరోసాను ఈ పథకం అందిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా మహిళలు రూ.3,550 కోట్ల మేర ఆదా చేసుకున్నారని, ఇలా ఆదా అయిన ప్రతి రూపాయి వారి పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వివరించారు.ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధ్యం చేసినందుకు రాష్ట్రంలోని మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, పథకం విజయవంతం కావడంలో అహర్నిశలు కృషి చేసిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.2024 ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీ శక్తి పథకం ముఖ్యమైనది. ఈ పథకాన్ని 2025 ఆగస్టు 15 నుంచి అమల్లోకి తెచ్చారు.

# బార్ల యజమానులకు నష్టం లేదు.. వినియోగదారులపై స్వల్ప భారం : మంత్రి జూపల్లి

**హైదరాబాద్, అక్టోబరు 6 (ప్రజావినికిడి):**



రాష్ట్రంలో కొత్తగా ప్రతిపాదించిన ప్రివిలేజ్ ఫీజు వల్ల బార్ల యజమానులకు ఎలాంటి నష్టం జరగదని, వినియోగదారులపై మాత్రమే స్వల్ప భారం పడుతుందని తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ప్రివిలేజ్ ఫీజును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బార్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ చేపట్టిన నిరసనలపై ఆయన స్పందించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మద్యం ధరలు పెంచడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందే తప్ప, వినియోగం పెద్దగా తగ్గదని గత అనుభవాలు చెబుతున్నాయన్నారు. హైదరాబాద్ నగరం అప్‌గ్రేడ్ అయినందున, ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధంగానే ఇక్కడా బార్ లైసెన్సులను జారీ చేశామని తెలిపారు. ఈ కొత్త రుసుము బార్ యాజమాన్యాలకు నష్టం కలిగించేది కాదని ఆయన పునరుద్ఘాటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయం రూ.10,000 కోట్ల నుంచి రూ.36,000 కోట్లకు, అంటే దాదాపు 260 శాతం పెరిగిందని జూపల్లి గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం ఆదాయం ప్రస్తుతం రూ.40,000 కోట్లుగా ఉందని వివరించారు. ప్రభుత్వం చట్ట ప్రకారమే ముందుకు వెళుతోందని, మద్యం ఉత్పత్తికి నీటి కొరత ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపై ఆరోపణలు : బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ అరెస్ట్



**హైదరాబాద్, అక్టోబరు 6 (ప్రజావినికిడి):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబంపై ఆరోపణలు చేస్తూ వివాదాస్పద బ్యానర్లు ఏర్పాటు చేసిన కేసులో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేత, ఆ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను గోపాలపురం పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రి వద్ద అభ్యంతరకర రీతిలో బ్యానర్లు ప్రదర్శించారన్న అభియోగంపై ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం, మెడికవర్ ఆసుపత్రికి సంబంధించి రూ. 13,200 కోట్ల మేర ఆర్థిక లావాదేవీలు జరిగాయని ఆరోపిస్తూ క్రిశాంక్ తన అనుచరులతో కలిసి ఆసుపత్రి వెలుపల బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఉపయోగిస్తూ, ఆయనకు అభినందనలు తెలుపుతున్నట్లుగా వ్యంగ్యంగా వీటిని రూపొందించారు. దీనిపై కాంగ్రెస్ నాయకుడు మెట్టు సాయి కుమార్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్), సైబర్ క్రైమ్ విభాగాలకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు అక్టోబర్ 5న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో క్రిశాంక్, 'వీ= మీడియా తెలంగాణ" ప్రతినిధులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 353(2), 352 కింద కేసులు నమోదయ్యాయి.

అరెస్టుకు ముందు క్రిశాంక్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ, వివాదాస్పద లావాదేవీల ద్వారా నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కుటుంబానికి చెందిన వ్యాపార ఆస్తులు, ఆర్థిక లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)తో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే కేసులో గతంలో బీఆర్ఎస్ నాయకులు సాయికిరణ్, వినీత్‌లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు.

క్రిశాంక్ అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి అవినీతిని ప్రశ్నించినందుకే కక్షపూరితంగా క్రిశాంక్‌ను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ఎండగడుతూనే ఉంటామని ఆయన సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశారు.

మరోవైపు బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ప్రభుత్వం, కాంగ్రెస్ నేతలు కొట్టిపారేశారు. ముఖ్యమంత్రి కుటుంబానికి మెడికవర్ ఆసుపత్రితో ఎటువంటి వ్యాపార సంబంధాలు లేవని తెలంగాణ ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. తాజా అరెస్టు పరిణామాలతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలు మరింత ముదిరాయి.

# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి బెయిల్..





## జైలు నుంచి విడుదల

**హైదరాబాద్, అక్టోబరు 6 (ప్రజావినికిడి):**
లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో అరెస్టయిన ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డికి ఊరట లభించింది. సుమారు 67 రోజులుగా జైల్లో ఉన్న ఆయనకు హైదరాబాద్‌లోని ఉప్పరపల్లి కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన చర్లపల్లి జైలు నుంచి విడుదలయ్యారు. గతంలో ఉదయ్ కృష్ణారెడ్డి తనను లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ, ఆయన సహచర మహిళా ఐపీఎస్ అధికారి అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు అనంతరం ఉదయ్ కృష్ణారెడ్డిని అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని కోర్టులో

# రోస్టర్ కదిపితే.. రేవంత్ సర్కారుతో రణమే!

## మాదిగలకు 15% వాటా ఇవ్వాలి.. రోస్టర్ మార్చే యత్నాలను అడ్డుకుంటాం

## హామీ నిలబెట్టుకోండి.. లేకుంటే ఉద్యమానికి సిద్ధం -మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, అక్టోబరు 6 (ప్రజావినికిడి):** ఎస్సీ వర్గీకరణలో రోస్టర్ పాయింట్లను మార్చే ప్రయత్నం జరిగితే ఇక వెనక్కి తగ్గేది లేదని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రోస్టర్‌లో మార్పులు చేస్తే మాదిగ విద్యార్థులను సమీకరించి ఉద్యమానికి దిగుతామని, ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం న్యాయమైన వాటా దక్కలేదని పేర్కొన్న మందకృష్ణ. ఎస్సీ రిజర్వేషన్లు పెంచి మాదిగలకు 15 శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట ఎంఎస్ఎఫ్ ప్రతినిధుల జాతీయ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సదస్సుకు డా. సీహెచ్. సోమశేఖర్ మాదిగ అధ్యక్షత వహించారు.



**హామీ ఇచ్చారు.. నిలబెట్టుకోండి!**

ఎస్సీ వర్గీకరణ చట్టం అమల్లోకి వచ్చినప్పుడే మాదిగలకు జనాభా ప్రాతిపదికన తగిన వాటా రాలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తాను స్పష్టం చేశానని మందకృష్ణ మాదిగ తెలిపారు. 2026 జనాభా లెక్కల అనంతరం ఎస్సీ రిజర్వేషన్లను పెంచి, జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు వాటాలు కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. ఆ హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 15 శాతం వాటా దక్కాల్సిందేనని స్పష్టం చేశారు.

**వర్గీకరణ పూర్తయ్యాక.. మళ్లీ రోస్టర్ రగడ ఎందుకు?**

ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్, మంత్రివర్గ ఉపసంఘం తదితర ప్రక్రియలు పూర్తయ్యాయని, అనంతరం వర్గీకరణ చట్టం తీసుకొచ్చారని మందకృష్ణ పేర్కొన్నారు. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత మళ్లీ రోస్టర్ సవరణ పేరుతో కమిటీని పునర్నిర్మించడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. రోస్టర్ మార్పులకు ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

**ఆపకపోతే.. పోరాటమే**

రోస్టర్ సవరణ ప్రయత్నాలను విరమించుకోవాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళ్తే మాదిగ విద్యార్థులను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. సర్కారుతో తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు ఆయన చేసిన రాజకీయ హెచ్చరికలని స్పష్టంగా పేర్కొంటూ.. రోస్టర్ అంశంపై ప్రభుత్వం, సంబంధిత వర్గాల అభిప్రాయాలు కూడా చర్చకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొనవచ్చు.

**మాలలు కూడా సామాజిక న్యాయం కోసం కలిసి రావాలి**

కుల వివక్ష నిర్మూలన, సామాజిక న్యాయం కోసం మాలలు కూడా కలిసి రావాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. కులాల మధ్య విభేదాల కంటే సామాజిక న్యాయం కోసం ఐక్య ఉద్యమాలు అవసరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రకులాల్లోని పేదలను కలుపుకొని సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల నిర్మూలనకు పోరాడాలని అన్నారు.

**విద్యార్థుల చేతిలో మరో పోరాటం**

ఎస్సీ వర్గీకరణ సాధన కోసం సాగిన ఉద్యమంలో మాదిగ విద్యార్థులు పోషించిన పాత్ర చరిత్రాత్మకమని మందకృష్ణ మాదిగ అన్నారు. ఇక విద్యారంగ సమస్యలపైనా విద్యార్థి ఉద్యమం దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుకోవడం భారంగా మారిందని, సంక్షేమ హాస్టళ్లు సమస్యలతో సతమతమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్లు, ఇతర సామాజిక సమస్యలపై అన్ని వర్గాల విద్యార్థులను కలుపుకొని ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్ పోరాటాలు చేపడతామని ప్రకటించారు.

**సవాల్ విసిరారు.. స్పందన ఎవరిది?**

రోస్టర్ పాయింట్లలో మార్పులు చేస్తే ఉద్యమానికి దిగుతామని మందకృష్ణ మాదిగ చేసిన హెచ్చరికతో ఎంఎస్ఎఫ్ సదస్సు కేవలం విద్యార్థి సమావేశంగా కాకుండా ఎస్సీ రిజర్వేషన్లు, వర్గీకరణ, రోస్టర్ విధానంపై తదుపరి రాజకీయ చర్చకు వేదికగా మారింది. మందకృష్ణ సవాల్‌పై ప్రభుత్వం ఎలాంటి వైఖరి తీసుకుంటుందన్నదే ఇప్పుడు ప్రశ్న. వర్గీకరణపై ఇప్పటికే ముగిసిన ప్రక్రియను రోస్టర్ అంశం మళ్లీ రాజకీయ చర్చలోకి తెస్తుందా? లేక ప్రభుత్వం స్పష్టత ఇస్తుందా? అన్నది వేచిచూడాల్సిందే.

# గోషామహల్‌లో ముస్లిం ఓట్ల తొలగింపునకు కుట్ర

**: అసదుద్దీన్ ఒవైసీ**

**ముస్లిం ఓటర్లే లక్ష్యంగా కుట్ర జరుగుతోందన్న ఒవైసీ**

**పెద్ద సంఖ్యలో ఫారం-7 దరఖాస్తులు సమర్పిస్తున్నారని ఆరోపణ**

**వారిపై కేసులు నమోదు చేయాలని ఒవైసీ డిమాండ్**



**హైదరాబాద్, అక్టోబరు 6(ప్రజావినికిడి):**
గోషామహల్ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి ఉద్దేశపూర్వకంగా తొలగించేందుకు కుట్ర జరుగుతోందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర ఆరోపణలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో భాగంగా బల్క్ దరఖాస్తుల ద్వారా ఈ ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు.
హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గోషామహల్‌లోని బూత్ నంబర్ 28, 30, 127లో ముస్లిం ఓటర్ల పేర్లను తొలగించేందుకు ముందుగానే ప్రింట్ చేసిన ఫారం-7 దరఖాస్తులను సమర్పిస్తున్నారని ఆరోపించారు. ఈ ఓటర్లందరి పేర్లు కనీసం 2002 నుంచి జాబితాలో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఒకే వ్యక్తి 122 దరఖాస్తులు ఎలా సమర్పిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ కుట్ర వెనుక బీజేపీ నాయకులు ఉన్నారని ఒవైసీ ఆరోపించారు.
బల్క్‌గా, తప్పుడు ఫారం-7 దరఖాస్తులు దాఖలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియను పాత పద్ధతిలోనే జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

# బ్యాంక్ ఉద్యోగులకు 5 రోజుల పని డిమాండ్‌కు కవిత మద్దతు

**వారానికి 5 రోజులే పని.. బ్యాంక్ ఉద్యోగుల కోసం కవిత కీలక సూచన**

**హైదరాబాద్, అక్టోబరు 6 (ప్రజావినికిడి):**
బ్యాంకుల్లో షిఫ్ట్ విధానం పెట్టండి.. కేంద్రానికి విజ్ఞప్తి బ్యాంక్ ఉద్యోగుల డిమాండ్ న్యాయమైనదేనని వ్యాఖ్య బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని, లేదంటే షిఫ్ట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పనిభారం పెరిగిన నేపథ్యంలో ఉద్యోగులు చేస్తున్న ఈ డిమాండ్ న్యాయమైనదని ఆమె అభిప్రాయపడ్డారు.
"బ్యాంకులు తెరిచినప్పటి నుంచి ఉద్యోగులు నిరంతర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. కస్టమర్లను చూసుకోవడం, బ్యాక్-ఎండ్ పనులు, టార్గెట్లు, నగదు సర్దుబాటు వంటి పనులతో సతమతమవుతున్నారు. పని గంటలు ముగిసిన తర్వాత కూడా రాత్రి 9, 10 గంటల వరకు పనిచేస్తున్నారు" అని తెలిపారు. గత దశాబ్దంలో డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ లావాదేవీలు పెరిగినప్పటికీ, ఉద్యోగులపై పనిభారం ఏమాత్రం తగ్గలేదని ఆమె పేర్కొన్నారు. శనివారాలు



పూర్తిగా సెలవులు ఇవ్వడం కష్టమైతే, బ్యాంకులను ఏడు రోజులూ తెరిచి ఉద్యోగులకు షిఫ్ట్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.
కాగా, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (ఖఫీదీఖ) చాలా కాలంగా వారానికి ఐదు రోజుల పని కోసం పోరాటం చేస్తోంది. ప్రస్తుతం బ్యాంకులకు రెండవ, నాల్గవ శనివారాలు మాత్రమే సెలవులు ఉన్నాయి. ఈ డిమాండ్‌పై ఇటీవల సమ్మెకు పిలుపునివ్వగా, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (×దీూ) చర్చలకు అంగీకరించింది. ఈ అంశాన్ని పరిశీలించేందుకు ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయడంతో యూనియన్లు సమ్మెను వాయిదా వేశాయి. అయితే, 2024 మార్చిలో జరిగిన వేతన ఒప్పందంలో ఐదు రోజుల పని విధానానికి ప్రభుత్వం అధికారికంగా అంగీకరించలేదని ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు గతంలోనే స్పష్టం చేశాయి. ప్రస్తుతం ఆర్‌బీఐ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, బీమా సంస్థల్లో ఇప్పటికే ఐదు రోజుల పని విధానం అమలవుతోంది. కమిటీ సిఫారసుల అనంతరం ఈ ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.



# తొలి టీ20 శతకంతో అయ్యర్ విధ్వంసం

**• వెస్టిండీస్‌పై భారత్ 8 వికెట్ల ఘన విజయం**

**లక్నో, అక్టోబర్ 6:** భారత కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ తొలి అంతర్జాతీయ టీ20 శతకంతో చెలరేగడంతో వెస్టిండీస్‌పై భారత్ ఘన విజయం సాధించింది. లక్నోలోని ఎకానా స్టేడియంలో జరిగిన తొలి టీ20లో 172 పరుగుల లక్ష్యాన్ని భారత్ 14.4 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ 10 ఆధిక్యంలోకి వెళ్లింది.లక్ష్య ఛేదనలో భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. అభిషేక్ శర్మ 21 పరుగులు చేయగా, సంజూ శాంసన్ 11 పరుగులకే ఔటయ్యారు. దీంతో 35 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ ఆదుకున్నారు. ఇద్దరూ కలిసి 137 పరుగుల అజేయ భాగస్వామ్యంతో జట్టును విజయతీరాలకు చేర్చారు.అయ్యర్ కేవలం 42 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. మొత్తంగా 43 బంతుల్లో 102 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. ఇషాన్ కిషన్ 37 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అయ్యర్ దూకుడుతో భారత్ 32 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది.అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 19.1 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌటైంది. షాయ్ హోప్ 52, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 56 పరుగులతో రాణించారు. భారత బౌలర్లలో అరంగేట్రం చేసిన నమన్ ధీర్ 3 వికెట్లు పడగొట్టగా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీశారు.అద్భుత శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన శ్రేయాస్ అయ్యర్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

# మంధాన శకం షురూ

## జింబాబ్వే సిరీస్‌కు భారత మహిళల జట్టు కెప్టెన్‌గా స్మృతి మంధాన

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** భారత మహిళల క్రికెట్‌లో నవశకం మొదలైంది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ నుంచి వైదొలగడంతో ఆమె స్థానంలో ఓపెనర్ స్మృతి మంధాన పూర్తి స్థాయి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. స్వదేశంలో జింబాబ్వేతో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లకు మంధానను సారథిగా ఎంపిక చేస్తూ సెలెక్టర్లు మంగళవారం జట్లను ప్రకటించారు.సీనియర్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మకు వన్డే వైస్ కెప్టెన్‌గా, ఓపెనర్ షఫాలీ వర్మకు టీ20 వైస్ కెప్టెన్‌గా అవకాశం కల్పించారు. కెప్టెన్సీ నుంచి తప్పుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్ ప్లేయర్‌గా రెండు జట్లలోనూ కొనసాగనుంది. అక్టోబర్ 16 నుంచి భారత్, జింబాబ్వే మధ్య సిరీస్ ప్రారంభం కానుంది.**భారత వన్డే జట్టు**స్మృతి మంధాన (కెప్టెన్), షఫాలీ వర్మ, ప్రతికా రావల్, హర్మన్‌ప్రీత్ కౌర్, హర్లీన్ డియోల్, తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), యస్తికా భాటియా (వికెట్ కీపర్), రీచా ఘోష్ (వికెట్ కీపర్), వైష్ణవి శర్మ, నందిని శర్మ, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే, రేణుకా ఠాకూర్.**భారత టీ20 జట్టు** స్మృతి మంధాన (కెప్టెన్), షఫాలీ వర్మ (వైస్ కెప్టెన్), నికీ ప్రసాద్, హర్మన్‌ప్రీత్ కౌర్, అనుష్క శర్మ, రీచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), దీప్తి శర్మ, ప్రేమా రావత్, నందిని శర్మ, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, మిన్ను మణి, జింతిమణి కలిత.



# నాయకత్వానికి సెలవ్

**- కెప్టెన్సీ నుంచి తప్పుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** భారత మహిళల క్రికెట్‌కు తొలి ఐసీసీ టైటిల్ ప్రపంచకప్‌ను అందించిన నాయకి హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వ బాధ్యతలకు వీడ్కోలు పలికింది. 2025 మహిళల వన్డే ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌కు జోష్ అందించిన హర్మన్‌ప్రీత్.. తాజాగా ఆసియా క్రీడల్లోనూ భారత్‌ను చాంపియన్‌గా నిలబెట్టింది.37 ఏండ్ల హర్మన్‌ప్రీత్ కౌర్ భారత్‌కు మూడు ఫార్మాట్లలో కెప్టెన్‌గా వ్యవహరించిన అనంతరం నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు మంగళవారం తన సామాజిక మాధ్యమ ఖాతాలో వెల్లడించింది. ఆమె భారత్‌కు ఐదు టెస్టులు, 51 వన్డేలు, 155 టీ20ల్లో కెప్టెన్సీ వహించింది.బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా, చీఫ్ కోచ్ అమోల్ ముజుందార్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన సోమవారం గువహటిలో భారత క్రికెట్ రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. ఆ తర్వాత ఒక్కరోజు వ్యవధిలోనే హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీ నుంచి తప్పుకోవడం గమనార్హం.కెప్టెన్‌గా తప్పుకున్నప్పటికీ హర్మన్‌ప్రీత్ కౌర్ భారత జట్టులో కీలక క్రీడాకారిణిగా కొనసాగనుంది. ఇప్పటివరకు వైస్ కెప్టెన్‌గా ఉన్న స్మృతి మంధాన భారత మహిళల జట్టు నాయకత్వ పగ్గాలు అందుకోనుంది.

# భారత్ టాస్ గెలిచి బౌలింగ్

**• టీ20 అరంగేట్రం చేసిన నమన్ ధీర్**



**లక్నో, అక్టోబర్ 6:** వెస్టిండీస్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన తొలి టీ20లో భారత కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్నారు. రాత్రి మంచు ప్రభావం ఉంటుందని భావించిన భారత్.. లక్ష్య ఛేదనకు మొగ్గుచూపింది.ఈ మ్యాచ్‌తో ఆల్‌రౌండర్ నమన్ ధీర్ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ అతనికి తొలి టీ20 అంతర్జాతీయ క్యాప్‌ను అందజేశాడు. సెప్టెంబర్ 27న వెస్టిండీస్‌తోనే వన్డేల్లో అరంగేట్రం చేసిన నమన్ ధీర్‌కు ఇప్పుడు టీ20ల్లోనూ అవకాశం లభించింది.భారత తుది జట్టులో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్, తిలక్ వర్మ, శివమ్ దూబే, నమన్ ధీర్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, మయాంక్ యాదవ్ ఉన్నారు. వైభవ్ సూర్యవంశీ, రవి బిష్ణోయ్, నితీశ్ కుమార్ రెడ్డి, ప్రిన్స్ యాదవ్‌లకు తుది జట్టులో చోటు దక్కలేదు.వెస్టిండీస్ జట్టుకు షై హోప్ కెప్టెన్‌గా వ్యవహరించడంతో పాటు వికెట్ కీపర్‌గా బాధ్యతలు చేపట్టాడు. మరోవైపు వెస్టిండీస్ స్పిన్నర్ అకీల్ హొసైన్‌కు ఇది 100వ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం.అనంతరం తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 171 పరుగులకు ఆలౌట్ కాగా, భారత్ 14.4 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ 43 బంతుల్లో 102 పరుగులతో అజేయ శతకం సాధించి భారత్‌కు ఎనిమిది వికెట్ల ఘన విజయం అందించాడు.

# 2036 ఒలింపిక్స్ ఆతిథ్యానికి గట్టిపోటీ

**- బిడ్డింగ్‌కు అక్టోబర్ 31 తుది గడువు**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** 2036లో జరగనున్న ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలని భారత్ చేస్తున్న ప్రయత్నాలకు గట్టి పోటీ ఎదురవుతోంది. విశ్వ క్రీడల నిర్వహణ హక్కుల కోసం భారత్‌తో పాటు జర్మనీ, హంగేరి, ఖతార్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, దక్షిణాఫ్రికా, తుర్కియే దేశాలు పోటీలో ఉన్నట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) వెల్లడించింది.భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు 2024లోనే ప్రతిపాదన సమర్పించిన విషయం తెలిసిందే. ఐఓసీ అధ్యక్షురాలిగా కిర్‌స్టీ కొవెంట్రీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ ప్రక్రియపై సమీక్ష చేపట్టింది. ఇప్పటికే 2028 ఒలింపిక్స్‌కు లాస్ ఏంజెల్స్, 2032 క్రీడలకు బ్రిస్బేన్ వేదికలుగా ఖరారయ్యాయి.2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం బిడ్డింగ్ వేసేందుకు అక్టోబర్ 31ని ఐఓసీ తుది గడువుగా నిర్ణయించింది. ప్రస్తుతం ఆసక్తి వ్యక్తం చేసిన ఏడు దేశాల ప్రతినిధులు నవంబర్‌లో ఐఓసీ ఫ్యూచర్ హోస్ట్ కమిషన్ ముందు తమ ప్రాజెక్టులను వర్చువల్‌గా సమర్పించనున్నారు. అనంతరం ఐఓసీ ఆయా దేశాల ప్రతిపాదనలను పరిశీలించనుంది.వచ్చే ఏడాది మార్చిలో ఐఓసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు వ్యూహాత్మక చర్చలు ప్రారంభించనుంది. ప్రాథమిక పరిశీలన అనంతరం అర్హత కలిగిన దేశాల ప్రాజెక్టులను మరింత లోతుగా పరిశీలించనుంది. 2028 డిసెంబర్‌లో అనువైన దేశాలతో ఐఓసీ చర్చలు జరపనుండగా, 2029 మధ్యలో 2036 ఒలింపిక్స్ ఆతిథ్య దేశాన్ని ఐఓసీ సభ్యులు ఖరారు చేయనున్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్‌గా గంగూలీ

**- ఐపీఎల్ 2027 సీజన్‌కు సౌరవ్ గంగూలీ నియామకం**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్రధాన కోచ్‌గా నియమితులయ్యారు. ఐపీఎల్ 2027 సీజన్ కోసం గంగూలీని హెడ్ కోచ్‌గా నియమించినట్లు ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ మంగళవారం ప్రకటించింది.2019లో సలహాదారుగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో గంగూలీ అనుబంధం ప్రారంభమైంది. ఆ తర్వాత ఫ్రాంచైజీలో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. పురుషుల, మహిళల జట్లకు డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా కూడా పనిచేశారు. తాజాగా ప్రధాన కోచ్‌గా కొత్త బాధ్యతలు చేపట్టనున్నారు.హెడ్ కోచ్ బాధ్యతలు చేపట్టడం పట్ల గంగూలీ సంతోషం వ్యక్తం చేశారు. ఢిల్లీ క్యాపిటల్స్ తనకు ఎంతో ప్రత్యేకమైన జట్టు అని, యాజమాన్యం, సహాయక సిబ్బంది, ఆటగాళ్లతో తనకు మంచి అనుబంధం ఉందని తెలిపారు. ప్రతిభావంతమైన ఆటగాళ్లతో బలమైన, నిర్భయమైన జట్టును నిర్మించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఇప్పటివరకు ఢిల్లీ క్యాపిటల్స్‌కు హేమాంగ్ బదానీ ప్రధాన కోచ్‌గా వ్యవహరించారు. ఆయన స్థానంలో గంగూలీ బాధ్యతలు స్వీకరించనున్నారు. గత రెండు సీజన్లలో జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోవడంతో కోచింగ్, వ్యూహాలు, ఆటగాళ్ల ఎంపికపై ఫ్రాంచైజీ దృష్టి సారించింది.

# టీమిండియాకు ఓపెనింగ్ తలనొప్పి

**• వైభవ్ కోసం బెంచ్‌పై ఉండేది ఎవరు..?**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** భారత క్రికెట్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు. ముఖ్యంగా టీ20ల్లో విధ్వంసక బ్యాటింగ్‌తో ఆకట్టుకుంటున్న 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు సీనియర్ ఆటగాళ్లకు సవాల్‌గా మారాడు. అతడిని ఆడించేందుకు టీమ్ మేనేజ్‌మెంట్ కొన్ని సందర్భాల్లో కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది.ఐర్లాండ్ పర్యటనకు ఎంపికైన వైభవ్ బెంచ్‌కే పరిమితం కాగా, ఇంగ్లండ్‌తో సిరీస్‌లో సంజూ శాంసన్‌ను తప్పించి అతడికి అవకాశం కల్పించారు. పెద్ద బౌండరీలున్న ఇంగ్లండ్ పిచ్‌లపై భారీ స్కోర్లు చేయకపోయినా తన దూకుడైన ఆటతో ఆకట్టుకున్నాడు. జింబాబ్వే పర్యటనలో రెండు అర్ధ శతకాలతో సత్తా చాటాడు. అయితే అఫ్గానిస్థాన్‌తో జరిగిన సిరీస్‌లో మాత్రం అతడికి అవకాశం లభించలేదు. వెస్టిండీస్‌తో ఐదు టీ20ల సిరీస్ నేపథ్యంలో మరోసారి వైభవ్ పేరు తెరపైకి వచ్చింది. ఓపెనర్‌గా అభిషేక్ శర్మకు చోటు దాదాపు ఖాయమవడంతో మరో స్థానానికి సంజూ శాంసన్, వైభవ్ మధ్య పోటీ నెలకొంది. ఈ క్రమంలో వరల్డ్‌కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన సంజూను పక్కన పెట్టాల్సిన పరిస్థితి రావడం టీమ్ మేనేజ్‌మెంట్‌కు సవాల్‌గా మారింది.వైభవ్ విషయంలో బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కీలక వ్యాఖ్యలు చేశారు.

చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయికి వచ్చిన వైభవ్ ప్రస్తుతం జట్టుతో ఎక్కువ సమయం గడుపుతూ నాణ్యమైన ఆటగాళ్లను గమనించడం, వారి నుంచి నేర్చుకోవడం ద్వారా మరింత మెరుగవ్వాలని సూచించారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ప్రతిభ ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో అవకాశం కోసం ఎదురుచూడాల్సి ఉంటుందని పేర్కొన్నారు .ఇప్పటివరకు ఎనిమిది టీ20ల్లో ఆడిన వైభవ్ రెండు అర్ధ శతకాలతో 246 పరుగులు చేశాడు. అతడి స్ట్రైక్ రేట్ 186.36గా ఉండగా, అత్యధిక వ్యక్తిగత స్కోరు 81 పరుగులు. దీంతో వెస్టిండీస్‌తో సిరీస్‌లో అతడికి అవకాశం లభిస్తుందా? లేక సీనియర్ ఆటగాళ్లకే మరోసారి ప్రాధాన్యం ఇస్తారా? అనే ఆసక్తి నెలకొంది.

# 9 మంది దర్శకులతో 'కామ్రేడ్ కల్యాణ్' ట్రైలర్ లాంచ్

విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించే హీరో శ్రీవిష్ణు నటిస్తున్న కొత్త చిత్రం 'కామ్రేడ్ కల్యాణ్'. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా చిత్ర బృందం ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. టాలీవుడ్‌కు చెందిన 9 మంది ప్రముఖ దర్శకులు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. రామ్ గోపాల్ వర్మ, హరీశ్ శంకర్, అనిల్ రావిపూడి, గోపీచంద్ మలినేని, బాబీ, శివ నిర్వాణ, నందిని రెడ్డి, బీవీఎస్ రవి, రామ్ అబ్బరాజు వంటి అగ్ర దర్శకులు కలిసి ఈ ట్రైలర్‌ను లాంచ్ చేయడం ఇండస్ట్రీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

'కామ్రేడ్ కల్యాణ్' ట్రైలర్ విషయానికొస్తే, ఆద్యంతం నవ్వులు పంచేలా దీన్ని తీర్చిదిద్దారు. ఒక థియేటర్ ఓనర్ అయిన హీరో, అనుకోకుండా 'కామ్రేడ్'గా మారడం, ఆ తర్వాత జరిగే పరిణామాలు ఫన్నీగా ఉంటాయని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. శ్రీవిష్ణు తనదైన కామెడీ టైమింగ్‌తో, మేనరిజమ్స్‌తో ఆకట్టుకున్నారు. ఆయన తల్లి పాత్రలో సీనియర్ నటి రాధిక శరత్‌కుమార్ నటన, కమెడియన్ సత్యతో సాగే సన్నివేశాలు నవ్వులు పూయించడం ఖాయంగా కనిపిస్తోంది. వెన్నెల కిషోర్, ఉపేంద్ర లిమాయే వంటి నటులు కూడా తమ పాత్రల్లో ఒదిగిపోయారు. ఈ చిత్రంలో శ్రీవిష్ణు సరసన మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, షైన్ టామ్ చాకో కీలకమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్న 'కామ్రేడ్ కల్యాణ్' సినిమాను వెంకటకృష్ణ కర్నాటి, సీత కర్నాటి నిర్మిస్తున్నారు. ప్రముఖ రచయిత కోన వెంకట్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. తన సినిమాకు మద్దతుగా నిలిచిన దర్శకులకు కోన వెంకట్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. "నా బలం, నా వాళ్లు" అంటూ వారిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన రాగా, తాజాగా విడుదలైన కామెడీ ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. పూర్తిస్థాయి వినోదాన్ని పంచేలా రూపొందిన 'కామ్రేడ్ కల్యాణ్' ఈ నెల 9న థియేటర్లలో విడుదల కానుంది.




# పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో వేట మొదలుపెట్టిన టైగర్

సూపర్‌స్టార్ రజినీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించిన పవర్‌ఫుల్ ట్రైలర్‌ను సోమవారం చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ విడుదల చేసింది. ఆద్యంతం యాక్షన్ సన్నివేశాలు, ఆకట్టుకునే సంభాషణలతో నిండిన ఈ ట్రైలర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. "టైగర్ ముత్తువేల్ పాండియన్ తిరిగి వచ్చాడు. వేట మొదలైంది!" అనే క్యాప్షన్‌తో సన్ పిక్చర్స్ సోషల్ మీడియాలో ఈ ట్రైలర్‌ను పంచుకుంది. ట్రైలర్ ప్రారంభంలో, నటుడు సూరజ్ వెంజరమూడు పాత్ర తన వద్ద బందీగా ఉన్న వ్యక్తిని ప్రశ్నించడంతో మొదలవుతుంది. "గత రెండు నెలల్లో ఈ పని చేసిన వ్యక్తి గురించి నీకు ఏమైనా తెలిసిందా?" అని అడగ్గా, "నాకే కాదు, నువ్వు కూడా అతడిని కనిపెట్టలేవు" అని బందీ సమాధానమిస్తాడు. కేవలం సూరజ్ పాత్రే కాకుండా, చాలా మంది విలన్లు తమకు జరుగుతున్న నష్టం వెనుక ఎవరున్నారని తలలు పట్టుకుంటున్నట్టు ట్రైలర్‌లో చూపించారు. ఆ తర్వాతే టైగర్ ముత్తువేల్ పాండియన్‌గా రజినీకాంత్ స్టైల్‌గా ఎంట్రీ ఇస్తారు. కథనం ప్రకారం, ముత్తువేల్ పాండియన్ ఒక డ్రైవర్‌గా నటిస్తూ అండర్‌కవర్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. విలన్ల నెట్‌వర్క్‌లో ఇంకా పెద్ద తలలు ఎవరైనా ఉన్నారా అని కనిపెట్టేందుకే అతను ఈ వ్యూహం పన్నినట్టు ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. తన శత్రువులను అంతం చేయడానికి టైగర్ స్నైపర్లను ఉపయోగించగా, తాము కూడా స్నైపర్లను వాడగలమని విలన్‌గా నటిస్తున్న ఎస్.జె. సూర్య చెప్పడం ఆసక్తిని రేపుతోంది. ఈ ట్రైలర్‌లో రజినీకాంత్, విద్యా బాలన్ మధ్య జరిగే సంభాషణ కూడా ఆకట్టుకుంటుంది. "టీ తాగుతారా, కాఫీ తాగుతారా?" అని ఆమె అడిగితే, సున్నితంగా వద్దని ఆయన అంటారు. దానికి ఆమె, "ఆప్షన్ టీ లేదా కాఫీకి మధ్య మాత్రమే, తాగడమా వద్దా అని కాదు" అని బదులివ్వడం గమనార్హం. "కల్ప్రక్స్" అనే భయంకరమైన వ్యక్తుల గురించి ఒకరు హెచ్చరించగా, "అయ్యో, నాకు తెలియదే.. చూద్దామా?" అని రజినీ నవ్వుతూ చెప్పే డైలాగ్ ఆయన పాత్రలోని ధైర్యాన్ని తెలియజేస్తుంది. పాత కాలం రౌడీయిజానికి, ఇప్పటి ట్రెండ్‌కు తేడా వివరిస్తూ, "శత్రువులందరినీ ఒకేచోటకి చేర్చి బాంబు పెట్టడమే ఇప్పటి స్టైల్" అని రజినీ చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్ ట్రైలర్‌కే హైలైట్‌గా నిలిచింది. ఇదివరకే విడుదలైన రిలీజ్ డేట్ టీజర్‌లో వినాయకన్ పాత్ర "నన్ను చంపి నువ్వు ప్రశాంతంగా ఉండలేవు. నా వెనుక పెద్ద ప్రపంచం ఉంది. ఎవరు, ఎప్పుడు, ఎలా వస్తారో నీకు తెలియదు. నీ జీవితం నరకంగా మారుతుంది" అని హెచ్చరించడం తెలిసిందే. దానికి కొనసాగింపుగా ఈ ట్రైలర్ ఉండటంతో సినిమాపై ఉత్కంఠ పెరిగింది. ఈ చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.




# అనుపమ క్యూట్ స్టైల్.. ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్న లుక్!



టాలీవుడ్ క్యూట్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న ట్రెడిషనల్ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. పచ్చని ప్రకృతి నడుమ, తనదైన చిరునవ్వుతో ఆమె దిగిన పిక్స్ నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. వైబ్రెంట్ గ్రీన్ సిల్క్ శారీలో అచ్చం పక్కింటి అమ్మాయిలా కనిపిస్తూ, కుర్రకారు హృదయాలను కొల్లగొడుతున్న ఈ అందమైన ఫోటోషూట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. గ్రీన్ సిల్క్ శారీ అండ్ ఎమరాల్డ్ టోన్స్ : తాజా ఫోటోషూట్ కోసం అనుపమ పరమేశ్వరన్ అద్భుతమైన ఎమరాల్డ్ గ్రీన్ చీరను ఎంచుకుంది. డ్యూయల్-టోన్ టెక్స్చర్‌తో పాటు చీర అంతటా సన్నని గోల్డెన్ హారిజాంటల్ స్ట్రిప్స్, అంచుల వెంబడి వెడల్పాటి గోల్డ్ బార్డర్ ఉన్న ఈ చీర ఆమెకు రాయల్ లుక్‌ను తెచ్చిపెట్టింది. ఇక దీనికి మ్యాచింగ్‌గా క్లోజ్-నెక్, ఎల్బో-లెంత్ బ్లౌజ్ ధరించి ఎంతో పద్ధతిగా, కనిపించింది. ట్రెడిషనల్ జ్యువెలరీ అండ్ నేచురల్ మేకప్ : ఈ సాంప్రదాయ లుక్‌ను మరింత హైలైట్ చేయడానికి అనుపమ సున్నితమైన గోల్డ్ చోకర్ నెక్లెస్, చేతి నిండా పచ్చని గాజులు, గోల్డెన్ బ్యాంగిల్స్ ధరించింది. నుదుట చిన్న బొట్టు, ముఖంపై పడే రింగుల జుట్టు (సాఫ్ట్ కర్ల్స్), ఎలాంటి హంగుబాట్లు లేని నాచురల్ మేకప్ ఆమె అందాన్ని రెట్టింపు చేశాయి. "మగలే" మూమెంట్‌ను తలపించేలా ఆమె ఇచ్చిన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయ్ సౌత్ ఇండస్ట్రీలో వరుస విజయాలు: ఇక 'అ ఆ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అనుపమ, 'ఉన్నది ఒకటే జిందగీ', 'కార్తికేయ 2', అలాగే బ్లాక్‌బస్టర్ 'టిల్లు స్క్వేర్' చిత్రాలతో తన సత్తా చాటింది. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా తమిళ, కన్నడ పరిశ్రమల్లోనూ వైవిధ్యమైన పాత్రలు చేస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. చేతిలో క్రేజీ ప్రాజెక్టులు: ప్రస్తుతం అనుపమ కెరీర్ ఫుల్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఇటీవలే 'డ్రాగన్', 'పరధ', 'బైసన్ కాలమదన్', 'కిష్కింధపురి' , 'లాక్‌డౌన్', 'మరీచిక' వంటి చిత్రాలతో అలరించిన ఆమె, త్వరలో 'క్రేజీ కల్యాణం', 'భోగి' వంటి క్రేజీ ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక తన సహజమైన నటన, క్యూట్ స్మైల్‌తో కోట్లాది మంది హృదయాలను గెలుచుకుంటున్న అనుపమ పరమేశ్వరన్, రాబోయే రోజుల్లో వెండితెరపై మరిన్ని ఘన విజయాలు సాధించాలని అభిమానులు మనసారా కోరుకుంటున్నారు



# "అందుకే మా రిలేషన్‌షిప్‌ను సీక్రెట్‌గా ఉంచాం"..

## ఆసక్తికర విషయాలను పంచుకున్న విజయ్-రష్మిక



సెలబ్రిటీల ప్రేమకథల్లో ఏదో ఒక దశలో 'ఎప్పుడు ప్రేమలో పడ్డారు?', 'ఎవరు ముందుగా ప్రపోజ్ చేశారు?' అనే ప్రశ్నలు వస్తూనే ఉంటాయి. రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ విషయంలో మాత్రం ఈ ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పడం కాస్త కష్టమే. ఎందుకంటే.. తమ బంధానికి వాళ్లు ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన తేదీ పెట్టుకోలేదు. ప్రేమను ప్రకటించుకోలేదు. ప్రపోజ్ కూడా చేసుకోలేదు. అయినా ఒకరితో ఒకరు ఉంటూ.. తమ బంధం ఎప్పుడు ప్రేమగా మారిందో తెలియకుండానే పెళ్లి వరకు వచ్చేశారు. 2026 ఫిబ్రవరిలో రష్మిక, విజయ్ పెళ్లి చేసుకున్నారు. అప్పటివరకు వీరిద్దరి గురించి ఎన్నో వార్తలు వచ్చినా.. తమ వ్యక్తిగత జీవితంపై మాత్రం ఇద్దరూ పెద్దగా మాట్లాడలేదు. తాజాగా 'రణబాలి' ప్రమోషన్లలో భాగంగా శుభంకర్ మిశ్రా పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఈ జంట.. చాలాకాలం తమ రిలేషన్‌షిప్‌ను ఎందుకు ప్రైవేట్‌గా ఉంచారో చెప్పారు. విజయ్ మాటల్లో చెప్పాలంటే.. రష్మికతో తన పరిచయం తొలుత ప్రేమతో మొదలవలేదు. ఇద్దరూ కలిసి పనిచేసే కోస్టార్స్ అంతే. ఆ పరిచయం కాస్తా స్నేహంగా మారింది. అది పెరిగేకొద్దీ ఒకరంటే ఒకరికి ఇష్టం పెరిగింది. చివరికి అదే బంధం పెళ్లి వరకు వెళ్లింది. అయితే ఈ మొత్తం ప్రయాణాన్ని తాము దాచిపెట్టేందుకు ఎప్పుడూ ప్రయత్నించలేదని విజయ్ చెప్పాడు. బయట ప్రపంచానికి తమ బంధం గురించి చెప్పాలనే అవసరం మాత్రం తనకు అనిపించలేదన్నాడు. తన వ్యక్తిగత జీవితం గురించి అందరికీ చెప్పాల్సిన బాధ్యత తనపై లేదనే భావనతోనే ఉన్నానని విజయ్ స్పష్టం చేశాడు.

# తెలుగు సినిమా ఒక్కటే.. తెలంగాణ, ఆంధ్ర అని విడగొట్టొద్దు: నరేశ్



తెలుగు చిత్ర పరిశ్రమలో సినిమాలను ప్రాంతాల వారీగా విభజించడం సరికాదని, ఉన్నది ఒకే ఒక్క తెలుగు సినిమా అని సీనియర్ నటుడు నరేశ్ అన్నారు. ఇటీవల తెలంగాణ సినిమా, రాయలసీమ సినిమా, ఉత్తరాంధ్ర సినిమా అంటూ ముద్రలు వేయడం ఒక ఫ్యాషన్‌గా మారిపోయిందని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో జరిగిన 'గరివిడి లక్ష్మి' బయోపిక్ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ.. "పాటలకు, సంగీతానికి ఎలాగైతే సరిహద్దులు ఉండవో, సినిమాకు కూడా ఎలాంటి ప్రాంతీయ భేదాలు ఉండవు. ప్రేక్షకులు కొరియన్, మలయాళం, తమిళ సినిమాలను భాషతో సంబంధం లేకుండా ఆదరిస్తున్నప్పుడు, మన సినిమాలను మనం ఎందుకు ప్రాంతాల వారీగా విడదీస్తున్నాం?" అని ప్రశ్నించారు. తమిళంలో వచ్చిన 'మణ్ వాసనై' (మట్టి వాసన) సినిమాను ఉదాహరిస్తూ... మట్టి వాసనకు ప్రాంతంతో సంబంధం లేదని, అది అందరినీ కలుపుతుందని అన్నారు. 'గరివిడి లక్ష్మి' కథ కూడా ప్రతి తెలుగు ప్రేక్షకుడిని కదిలిస్తుందని తెలిపారు. ప్రముఖ బుర్రకథ కళాకారిణి గరివిడి లక్ష్మి జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంపై నరేశ్ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. "ఈ దసరాకు బాక్సాఫీస్ వద్ద విజయం సాధించే మొదటి చిత్రం 'గరివిడి లక్ష్మి' అవుతుంది. ఇది 'మహానటి'లా వినోదం, భావోద్వేగాలు కలగలిపిన బయోపిక్. ఈ చిత్రానికి జాతీయ అవార్డులు కూడా వస్తాయని ఆశిస్తున్నా" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 17న థియేటర్లలో విడుదల కానుంది.

# పుస్తక రూపంలో రమాప్రభ జీవిత కథ.. 'ఇదేనండి నా కథ' ఆవిష్కరణ

సీనియర్ నటి రమాప్రభ జీవిత ప్రయాణం పుస్తక రూపంలోకి వచ్చింది. 'రమాప్రభ.. ఇదేనండి నా కథ' పేరుతో వెలువడిన ఈ పుస్తకాన్ని ఆమె 81వ పుట్టినరోజు సందర్భంగా ఆవిష్కరించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలంలోని బసినకొండ పంచాయతీ, గంగన్నగారిపల్లెలో ఉన్న ఆమె నివాసంలో స్థానిక ప్రముఖులు, అభిమానులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొంతకాలంగా సినీ పరిశ్రమకు దూరంగా ఉంటూ రమాప్రభ ఆధ్యాత్మిక జీవనం గడుపుతున్నారు. స్థానిక డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు జింకల మోహనవల్లి, ఏడాది పాటు ఆమెను ఒప్పించి ఈ పుస్తకాన్ని రచించారు. సాధారణంగా చాలామంది తమ ఆత్మకథలను తామే రాసుకుంటారని, కానీ తన కథను మరొకరు రాయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా రమాప్రభ అన్నారు.



రమాప్రభ పుట్టినరోజున ఈ పుస్తకాన్ని విడుదల చేయడం ఆనందంగా ఉందని రచయిత్రి మోహనవల్లి తెలిపారు. నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో 1400కు పైగా చిత్రాల్లో నటించి రమాప్రభ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఈ పుస్తకంలో ఆమె సినీ జీవితంలోని ఎత్తుపల్లాలతో పాటు, వ్యక్తిగత జీవితంలోని తీపి, చేదు జ్ఞాపకాలను పొందుపరిచారు. చిత్రజ్యోతి కథనం ప్రకారం, ఈ కార్యక్రమానికి నవలా రచయిత టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి, యాదవల్లి భారతి, పలువురు స్థానిక ప్రముఖులు, ఆమె అభిమానులు హాజరయ్యారు. వెండితెరపై ఓ వెలుగు వెలిగిన నాటి నుంచి మదనపల్లెలో ప్రశాంత జీవనం గడుపుతున్న నేటి వరకు ఆమె ప్రయాణాన్ని ఈ పుస్తకం ఆవిష్కరిస్తుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613